నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ప్రభుత్వ, పరిశ్రమ, విద్యారంగాలను ఒక వేదికపైకి తీసుకురానున్న వెబినార్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన పిఎం గతిశక్తి జాతీయ ప్రాజెక్టుపై పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ), కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖలు 2022 ఫిబ్రవరి 28 (సోమవారం) వెబినార్ నిర్వహించనున్నది. పిఎం గతిశక్తి ప్రాధాన్యతను వివరించి వేగవంతమైన ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు కల్పించవలసిన చర్యలను చర్చించే లక్ష్యంతో డీపీఐఐటీ, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖలు తమ బడ్జెట్ అనంతర తొలి వెబినార్‌ను నిర్వహిస్తున్నాయి.

వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, విద్యారంగ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు వెబినార్‌లో పాల్గొంటారు. దేశ రవాణా రంగ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అనుసరించవలసిన వ్యూహాన్ని వెబినార్‌లో చర్చించడం జరుగుతుంది. గతిశక్తి ప్రాజెక్టు ప్రాధాన్యతను, భవిష్యత్ ప్రణాళికను, కేంద్ర బడ్జెట్‌లో దీనికి సంబంధించి పొందుపరిచిన అంశాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వివరిస్తారు. ముగింపు సమావేశానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ అధ్యక్షత వహిస్తారు. వివిధ అంశాలపై జరిగిన చర్చల వివరాలను నిపుణులు ముగింపు సమావేశంలో మరో సారి చర్చించి, నిర్ణయాలను అమలు చేసేందుకు అనుసరించవలసిన కార్యాచరణ కార్యక్రమాలు ఖరారు చేస్తారు.

హైదరాబాద్ సోమవారం 28-2-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 174 పేజీలు:4 వెల: రూ.1/-

ఢిల్లీకి క్షేమంగా చేరుకున్న మూడో విమానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ఉక్రెయిన్ నుంచి భారతీయులను తీసుకొచ్చిన మూడో విమానం కూడా క్షేమంగా ఢిల్లీకి చేరుకుంది. ఇందులో 240 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. బుడాపెస్ట్ నుంచి బయల్దేరిన ఈ విమానం ఆదివారం ఉదయానికి ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంది. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ విద్యార్థులందరికీ స్వాగతం పలికారు. స్వదేశానికి చేరుకోవడంతో విద్యార్థులు, కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉక్రెయిన్ నుంచి భారతీయులను తీసుకొచ్చిన రెండో విమానం కూడా శనివారం రాత్రి ఢిల్లీకి చేరుకుంది. రొమేనియా రాజధాని బుకారెస్ట్ నుంచి 250 మందితో ఉన్న ఈ విమానం ఢిల్లీకి క్షేమంగా చేరుకుంది.

కేంద్ర విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఇప్పటి వరకూ మొత్తం 709 మంది ఉక్రెయిన్ నుంచి భారతీయ విద్యార్థులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు.

ఇతర దేశాలకు భారత్ ఆదర్శంగా నిలిచింది: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: హునర్ హాట్ కార్యక్రమం కోసం అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో హునర్‌హాట్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.

కొవిడ్ వ్యాక్సిన్ తీసుకొచ్చి ఇతర దేశాలకు భారత్ ఆదర్శంగా నిలిచిందన్నారు. 180 కోట్ల వ్యాక్సిన్ డోసులు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

300 హస్త కళల స్టాల్స్ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేశామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులు ఇష్టమైన కళారూపాలు కొనుగోలు చేసుకోవచ్చన్నారు. రూ.730కోట్లు మైనార్టీ శాఖకు కేంద్రం ప్రతి ఏటా ఖర్చుచేస్తోందన్నారు.

4,300 మంది రష్యా సైనికుల్ని హతమార్చాం: ఉక్రేనియన్ డిప్యూటీ రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:తమపై యుద్ధానికి దిగిన రష్యా భారీగా మూల్యం చెల్లించుకుంటున్నదని ఉక్రెయిన్ తెలిపింది. తమ ఆర్మీ 4,300 మంది రష్యా సైనికుల్ని హతమార్చిందని ఉక్రేనియన్ డిప్యూటీ రక్షణ మంత్రి హన్నా మాల్యార్ ఆదివారం తెలిపారు. ఇది ధృవీకరించిన సంఖ్య అని చెప్పారు. రష్యాకు చెందిన 146 యుద్ధ ట్యాంకులు, 27 యుద్ధ విమానాలు, 26 హెలికాప్టర్లను ఉక్రెయిన్ ఆర్మీ ధ్వంసం చేసినట్లు ఫేస్‌బుక్ ద్వారా ఆమె వెల్లడించారు.

కాగా, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ఆదివారం నాటికి నాలుగో రోజుకు చేరింది. మరోవైపు రష్యా దళాలు ఉక్రెయిన్ రాజధాని కీవ్ వైపునకు దూసుకెళ్తున్నాయి. తాజాగా ఉక్రెయిన్ రెండో పెద్ద నగరమైన ఖార్కీవ్‌కు రష్యా దళాలు చేరాయి. అయితే ఉక్రెయిన్ ఆర్మీ కూడా తీవ్రంగా ప్రతిఘటిస్తున్నది. రష్యా సైనిక కాన్వాయ్‌ను నాశనం చేసినట్లు ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. తమ పోరాట ధాటిని రష్యా సైన్యం తట్టుకోలేకపోతున్నదని పేర్కొంది. దీనికి సంబంధించి పలు వీడియోలను విడుదల చేసింది.

ఉక్రెయిన్‌పై తీవ్ర దాడులకు రష్యా ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:చర్చల కోసం పంపిన ఆహ్వానాన్ని తిరస్కరించిన ఉక్రెయిన్‌పై ముప్పేట దాడికి రష్యా సిద్ధమవుతోంది. ఉక్రెయిన్‌పై దాడులు మరింత తీవ్రతరం చేయాలని రష్యా సైన్యానికి అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌ను అన్ని వైపుల నుంచి దాడి చేయాలని, చర్చలకు రానందుకు ఉక్రెయిన్‌ను సమాధానం చెప్పాలనే యోచనలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఉక్రెయిన్‌తో చర్చలు జరిపే ందుకు రష్యా ప్రతినిధి బృందం బెలారస్ వెళ్ళినట్లు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్‌ను ఉటంకిస్తూ ఓ వార్తా సంస్థ ఆదివారం తెలిపింది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ఫిబ్రవరి 24న ప్రారంభమైన తర్వా త చర్చలకు సిద్ధమవడం ఇదే మొదటిసారి. అయితే రష్యాతో బెలారస్‌లో చర్చలు జరిపేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలో డిమిర్ జెలెన్‌స్కీ తిరస్కరించారు. తమ దేశం పై రష్యా జరుపుతున్న దాడుల్లో కొన్ని బెలా రస్ గడ్డపై నుంచి జరుగుతున్నాయన్నారు. ఉక్రెయిన్‌పై దూకుడు స్వభావం ప్రదర్శించని ప్రాంతంలో మాత్రమే చర్చలు జరపడానికి వస్తామని చెప్పారు.

రష్యా దురాక్రమణను నిలువరించండి.. అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఉక్రెయిన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: రష్యా దురాక్రమణపై అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఐసీజే)ను ఉక్రెయిన్ ఆశ్రయించింది. అక్రమంగా తమ దేశంపై దాడి చేసి మారణ హోమాన్ని సృష్టిస్తున్న రష్యాపై చర్యలు కోరుతూ ఐసీజేకు దరఖాస్తు చేసింది. సైనిక కార్యకలాపాలను తక్షణం నిలిపివేసేలా రష్యాను ఆదేశించే అత్యవసర నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థించింది. తమ దరఖాస్తుపై విచారణ వచ్చే వారంలో ప్రారంభమవుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ ట్విట్టర్ ద్వారా ఈ విషయాన్ని తెలిపారు.

కాగా, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ఆదివారం నాటికి నాలుగో రోజుకు చేరింది. ఆ దేశంపై అన్నివైపుల నుంచి దాడిని తీవ్రం చేయాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ తన ఆర్మీని ఆదేశించారు. అలాగే ఉక్రెయిన్‌లో తెగువ చూపుతున్న సాయుధ, ప్రత్యేక ఆపరేషన్ బలగాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మరోవైపు రష్యా దళాలు ఉక్రెయిన్ రాజధాని కీవ్ వైపునకు దూసుకెళ్తున్నాయి. తాజాగా ఉక్రెయిన్ రెండో పెద్ద నగరమైన ఖార్కీవ్‌కు రష్యా దళాలు చేరాయి. అయితే ఉక్రెయిన్ ఆర్మీ కూడా తీవ్రంగా ప్రతిఘటిస్తున్నది. ఖార్కీవ్‌లోని ఒక స్కూల్లో దాగిన రష్యన్ దళాలతో ఉక్రెయిన్ సైన్యం, వాలంటీర్లు పోరాడారు. దీనికి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

అబద్ధాలు మాట్లాడద్దు : మంత్రి కొప్పుల

కరీంనగర్ ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు అసత్యాలు ప్రచారం చేస్తూ.. అబద్ధాలు మాట్లాడుతూ నీచమైన విమర్శలకు దిగితే నాలుక చీరేద్దామని, అందులో ఏ మాత్రం తగ్గేదే లేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బంధంపల్లి స్వరూప గార్డెన్స్‌లో ఆదివారం టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ బాధ్యతల స్వీకరణ, పెద్దపల్లి జిల్లా టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, పార్టీ టీఆర్ఎస్ అని పేర్కొన్నారు. అత్యధికంగా 70లక్షల మంది సభ్యులను కలిగిన పార్టీ టీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టంచేశారు.

అవకాశం వస్తే దేశానికే ప్రధానిగా నాయకత్వం వహించే సత్తా ఉన్న నేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేస్తే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని అసత్యాలను ప్రచారం చేస్తూ.. నీచమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనివ్వబోమని ఆయన హెచ్చరించారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడా, ఎవరికీ భయపడేది లేదని, టీఆర్ఎస్ పార్టీ ఒక బలమైన ప్రజా శక్తిగా ఎదిగిందన్నారు. ఎనిమిదేళ్లు దేశానికి నాయకత్వం వహిస్తున్న బీజేపీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన తెలంగాణకు చేసిందేమిటో ప్రజలకు తేల్చిచెప్పాలన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని, మండలి విప్ టీ. భానుప్రసాదరావు, జడ్పీ చైర్‌పర్సన్ పుట్ట మధకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు ఎల్. రమణ, కే. వెంకట్రావ్ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీచేసిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, ఫిబ్రవరి 27:: వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 145 మంది లబ్దిదారులకు రూ. 1, 45,16, 820 కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం చేయనన్ని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఇవాళ కేసీఆర్ పేదింటి యువతులకు మేనమామలా మారారని కొనియాడారు. పేదింటి అమ్మాయిలకు పెండ్లి కోసం రూ. 1,00,116లను తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు.

కొల్లేరు పరిరక్షణకు వడివడిగా అడుగులు.. ఉప్పు నీటి ప్రభావం నుంచి ఉపశమనం..

అమరావతి, ఫిబ్రవరి 27: కొల్లేరు మంచినీటి సరస్సుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సముద్ర ముఖద్వారం వద్ద మూడు రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రూ.312 కోట్లు నిధులు మంజూరు చేసింది. గత దశాబ్దకాలంగా కొల్లేరులో రెగ్యులేటర్లు, గరిశపూడి వద్ద అండర్ టర్నల్ నిర్మాణం చేయాలనే డిమాండ్ కార్యరూపం దాల్చనున్నది. మంచి నీటి సరస్సుగా పేరొందిన కొల్లేరు ఉప్పుమయమైంది. దీనితో పర్యావరణం దెబ్బతినకుండా సరస్సు సజీవంగా ఉండేలా రెగ్యులేటర్ల నిర్మాణానికి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయడంతో కొల్లేరు సరస్సు పూర్వవైభవం రావడంతో పాటు ఆ ప్రాంత సాగునీటి సమస్యకు పరిష్కారం లభించనున్నది.

ఖర్కీవ్ నుండి రష్యా బలగాలను తరిమి కొట్టాం- గవర్నర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:రష్యాపై ఉక్రెయిన్ ఎదురు దాడులు చేసింది. ఉక్రెయిన్ లోని ఖార్కివ్ లో రష్యా దాళాలు దాడులు చేశాయి. భారీ గ్యాస్ పైప్ లైన్ ని రష్యా బలగాలు పేల్చేశాయి. ఉక్రెయిన్ లో రెండో అతిపెద్ద నగరం ఖర్కీవ్. ఖర్కీవ్ నుంచి రష్యా సైన్యాన్ని తరిమికొట్టాం. ఖర్కీవ్ నగరం తిరిగి మా ఆధీనంలోకి వచ్చింది. రష్యా సైన్యానికి భారీ నష్టం జరిగిందని ఖర్కీవ్ గవర్నర్ వెల్లడించారు. ఖర్కీవ్ నుండి రష్యా బలగాలను తరిమి కొట్టామని గవర్నర్ తెలిపారు.

నదుల పరిరక్షణకు సీఎం కేసీఆర్ కృషి : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 27:నదుల పరిరక్షణ, పునరుద్ధరణకు సీఎం కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మిషన్‌కాకతీయను ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నారన్నారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఆదివారం జరిగిన నేషనల్ కన్వెన్షన్ ఆన్ రివర్స్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయతో పడ్డ ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టి.. ఆయకట్టు పెంచుకున్నామని, అలా రాష్ట్రంలో చెరువులను పునరుద్ధరించుకున్నామన్నారు.

దీంతో భారీ వర్షాలు పడినా చెరువు కట్టలు తగిపోలేదని, భూగర్భ జలాలు పెరిగాయన్నారు. 4వేల చెక్‌డ్యామ్‌లను రూ.6వేలకోట్లతో నిర్మించుకున్నామన్నారు. తద్వారా భూగర్భజలాలు పెరిగి.. సంవత్సరం అంతా చెరువులను వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. పట్టుదల ఉంటే కానిది ఏదీ లేదని సీఎం కేసీఆర్ నిరూపి ంచారన్నారు. 141 టీఎంసీల రిజర్వాయర్లను గోదావరి నదిపై నిర్మించుకున్నామని, భవిష్యత్ తరాల కోసం నదులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ చాలా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

రాష్ట్ర తలసరి ఆదాయం రెండింతలు 2014 తలసరి ఆదాయం రూ.1,24,104ఉంటే.. 2021 తలసరి ఆదాయం రూ.2,78,933కు పెరిగిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం రెండింతల వృద్ధి నమోదైందన్నారు. 2014లో జీడీపీ రూ.5,500 ఉండగా.. 2021లో జీడీపీ రూ.11,54,000 పెరిగిందన్నారు. తలసరి ఆదారంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో ఉందన్నారు. మూడున్నరేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశామని, ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీలెవల్ సాగునీటి ప్రాజెక్టు అని తెలిపారు.

మూసీ పునరుద్ధరణకు సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారని, కొద్ది రోజుల్లోనే వాటి పనులు మొదలుపెడుతారన్నారు. మూసీ నదిపై వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుతో 13 జిల్లాల్లో సాగునీరు అందుతుందని, ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్ తాగునీరు కూడా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విమానాల్లో భారతీయుల తరలింపునకు ఖర్చు ఎంతంటే..?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను ఉచిత ఖర్చుతో ప్రత్యేక విమానాల్లో వెనక్కి తీసుకువస్తామని భారత ప్రభుత్వం ప్రకటించడమే కాకుండా విమాన సర్వీసులను కూడా శనివారం నుంచి మొదలుపెట్టింది. ఖర్చులన్నీ ఉచితంగా భరిస్తామని కూడా భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ తరలింపు ప్రక్రియలో ప్రభుత్వానికి అయ్యే ఖర్చు ఎంత అనేది ఆసక్తి కలిగించే అంశం. ఎయిర్ ఇండియా ఇప్పటికే వందల్లో భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చింది. ఇందుకోసం భారీ బోయింగ్ 787 విమాన సేవలను ఉపయోగించుకుంటోంది.

విమానం ఇటు నుంచి బయులేదిర..అటు నుంచి తిరిగి రావడానికి..అంటే.. ఒక్కో ట్రిప్పుకు రూ.1.10 కోట్లు అవుతుందని ఎయిర్‌లైన్ వర్గాల సమాచారం. ఫ్లయిట్ ప్రయాణించిన సమయాన్ని బట్టి ఖర్చు కూడా పెరుగుతుంది. గంటకు అయ్యే ఖర్చు రూ.7 నుంచి 8 లక్షలు ఉంటుంది. ఎక్కడికి వెళ్తున్నాం, ఎంతదూరం వెళ్తున్నాం అనే దానిపైనే ప్రధానంగా ఖర్చు ఆధారపడి ఉంటుంది. సిబ్బంది, ఇబ్బంది, నేవిగేషన్, ల్యాండింగ్, పార్కింగ్ చార్జీలతో కలిపి మొత్తం ఖర్చు ఉంటుంది. దూర ప్రయాణాలకు సంబంధించిన ఫ్లయిట్స్ కావడంతో రెండు బ్యాచ్‌ల (టు సెట్స్) సిబ్బంది వీటిల్లో ప్రయాణిస్తారు. వెళ్లేటప్పుడు ఒక బ్యాచ్ విమానాన్ని ఆపరేట్ చేస్తుంది. రెండో బ్యాచ్ విశ్రాంతి తీసుకుంటుంది. తిరిగి వచ్చేటప్పుడు రెండో బ్యాచ్ విమానాన్ని ఆపరేట్ చేస్తుంది. మొదటి బ్యాచ్ రెస్ట్ తీసుకుంటుంది.ప్రస్తుతం బుచారెస్ట్ (రొమేనియా), బుడాపెస్ట్ (హంగేరి) నుంచి ఎయిర్ విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌ఎవేర్ ప్రకారం, బుచారిస్ట్ నుంచి బయలుదేరిన విమానం శనివవారం రాత్రి ముంబై చేరుకుంది. ఇందుకు 6 గంటలు పట్టింది. బుడాపెస్ట్ నుంచి ఢిల్లీకి వచ్చిన ఒక విమానం 6 గంటల సమయం తీసుకుంటే, ఢిల్లీ నుంచి బుడాపెస్ట్ బయలుదేరిన మరో విమానం 7 గంటల సమయం తీసుకుంది. బుచారిస్ట్ నుంచి ఢిల్లీకి వచ్చిన మరో ఎయిర్ ఇండియా విమానం 5 గంటలు తీసుకుంది. ఖర్చుపరంగా చూసినప్పుడు ఒక్కో గంటకు రూ.7 నుంచి 8 లక్షలు అవుతుంది. ఆ ప్రకారం ఒక్కో రౌండ్ ట్రిప్పుకు రూ.1.10 కోట్లు అవుతుంది. ఒక విమానం వెళ్లి, తిరిగి రావడానికి అయ్యే కనీస సమయం సుమారు 14 గంటలుగా లెక్కించవచ్చు. సమయం మరింత ఎక్కువ తీసుకుంటే ఖర్చు కూడా పెరుగుతుంది.

ఉక్రెయిన్ నుంచి వచ్చే వారి నుంచి ఎలాంటి ప్రయాణ ఖర్చులు వసూలు చేయమని, ప్రయాణం పూర్తిగా ఉచితమని భారత ప్రభుత్వం ప్రకటించింది. కొన్ని రాష్ట్రాలు సైతం ముందుకు వచ్చి ఉక్రెయిన్ నుంచి వచ్చే తమ రాష్ట్ర ప్రజల ఖర్చులను తామే భరిస్తామని ప్రకటించాయి. డ్రీమ్‌లైనర్‌లో 250కి పైగా సీట్లు ఉంటాయి. గంటకు ఐదు టన్నుల ఇంధనం ఖర్చు అవుతుంది. ఇతమిత్థంగా ఎంత ఖర్చు అయ్యిందనేది ఎయిర్‌లైన్ లెక్కించిన తర్వాత ఆ బిల్లును రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వానికి పంపుతుంది.

ఉక్రెయిన్‌లో ప్రధానంగా విద్యార్థులతో కలిసి 16,000 మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు విదేశాంగ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా ఈనెల 24న చెప్పారు. అప్పటి నుంచి 900 మందికి పైగా భారతీయులు భారత్‌కు తిరిగి వచ్చారు.

చరిత్రలో నేటినిజం

తే॥ ధర్మజ్ఞుడు జనసేవను
మర్మమ్ములు తెలియనట్టి మహనీయుడునై
శర్మమునలవిజ్ఞానిని
కర్మజ్ఞుడు-ఘనుడు-"కృష్ణ కాంతు"డు దలతున్,
-రాధశ్రీ

(ఫిబ్రవరి 28 కృష్ణకాంత్ జయంతి...)

సెల్: 9494481210

అమెరికా వీసా... ఈజీ... వ్యక్తిగత ఇంటర్వ్యూల రద్దు...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:: విద్యార్థులు, కార్మికులు, సంస్కృతి/ అసాధారణ సామర్థ్యమున్న వీసా దరఖాస్తుదారుల(ఏఎఫ్ వీ)కు సంబంధించి... వ్యక్తిగత ఇంటర్వ్యూలను అమెరికా రద్దు చేసింది. ఈ ఏడాది డిసెంబరు 31 వరకు... భారత్‌లో పెద్ద సంఖ్యలో వీసా దరఖాస్తుదారులకు వ్యక్తిగత ఇంటర్వ్యూలను అమెరికా రద్దు చేసింది. ఈ క్రమంలో... ఈ ఏడాది డిసెంబరు 31 వరకు వీసా అభ్యర్థులకు వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఉండబోవు. సీనియర్ అమెరికన్ దౌత్యవేత్త ఒకరు వెల్లడించిన వివరాల మేరకు... ఇంటర్వ్యూలు అవసరం లేని దరఖాస్తుదారులు/ కేటగరీలు... విద్యార్థులు, విద్యాసంబంధజే వీసాలు), కార్మికులు(హెచ్-1, హెచ్-2, హెచ్-3, వ్యక్తిగత ఎల్ వీసాలు, సంస్కృతి, అసాధారణ సామర్థ్యం, మరియు క్యూ వీసాలు). వీసా దరఖాస్తుదారులకు సంబంధించి అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వెసులుబాటు అన్న వ్యాఖ్యానాలు ఈ సందర్భంగా వినవస్తున్నాయి.

మార్చి 3న శాసనసభా, 4న బడ్జెట్?.. రూ.1.50లక్షల కోట్లకు దగ్గరలో బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 27: అసెంబ్లీ సమావేశమైన తొలిరోజు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం తర్వాత బీఏసీ సమావేశంలో శాసనసభా పనిదినాలను నిర్ణయించనున్నారు. ఈలోగా సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై టీఆర్ఎస్ ఎల్పీ సమావేశం సీఎం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించాలని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాలకు ముందే టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ శాసనసభ్యులతో భేటీ కానున్నారు. ఈ మేరకు సభ్యులకు సమాచారం ఇందించనున్నారు. అసెంబ్లీలో వ్యవహరించాల్సిన తీరు, ప్రతిపక్షాలను ఎదుర్కొనే అంశాలతోపాటు, ప్రభుత్వ పథకాలపై శాసనసభా వేదికగా ప్రజల్లోకి వెళ్లేలా అనుసరించాల్సిన వ్యూహాలను సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్నారు. గత బడ్జెట్ సమావేశాలను కూడా కోవిడ్ నేపథ్యంలో తక్కువ పనిదినాలతో ముగించారు. ఈ నేపథ్యంలో ఎక్కువ పనిరోజులు సభ నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. అన్ని పద్దులపై సవివరమైన చర్చతోపాటు, ప్రతీ అంశాన్ని చర్చించాలని సర్కార్ భావనగా ఉంది. ఈ ఏడాది సాగునీటిరంగానికి కేటాయింపులు తగ్గించి విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని భావిస్తోంది. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు అవసరాలకు మంజీర లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను సమావేశాల్లో ఆమోదించి ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లిట సెగ్మెంట్‌లో 100 మందికి తగ్గకుండా లబ్దిదారులకు దళితబంధు పథకం వర్తించేలా భారీగా నిధులను కేటాయించనున్నారు. అదేవిధంగా బీసీలు, రైతులకు రెండు కొత్త పథకాలను సీఎం కేసీఆర్ ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఇప్పటికే అచిర కాలకంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమం, వ్యవసాయం, పరిశ్రమలు, పెట్టుబడుల సాధన వంటి రంగాల్లో ముందంజలో ఉంది. ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక నిర్వమణలో దేశంలోనే తొలి స్థానంలో నిల్చింది. ఈ నేపథ్యంలో 2022-23 వార్షిక బడ్జెట్‌కు ఇవన్నీ చోధక శక్తులగా నిలవనున్నాయి. అప్పుల్లో బీజేపి పాలిత రాష్ట్రాలకంటే తెలంగాణ అదుపులోనే ఉందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా వెనుకడుగు వేయ లేదని ప్రస్తుత బడ్జెట్ ఘనాంకాల సవరించిన అంచనాలు ప్రస్తుటం చేస్తున్నాయి. రుణాలు పొందడంలో తెలంగాణ అనేక పెద్ద రాష్ట్రాల తర్వాతే 9వ స్థానంలో ఉంది. ఆర్థిక నిర్వహణలో దేశంలో గుజరాత్, కర్నాటకలకంటే ముందువరుసలోకి తెలంగాణ వచ్చి చేరింది. రాష్ట్ర రుణ-స్థూల జాతీయోత్పత్తి నిష్పత్తి(జీఎస్డీపీ) దేశంలోనే తక్కువగా నమోదైంది. జీఎస్డీపీలో సగటు అప్పు 16.1శాతంగా నమోదైంది. ఇది ఆతర రాష్ట్రాలకంటే అత్యల్పంగా ఉంది. రెవెన్యూ రాబడిలో రాష్ట్రం సొంత ఆదాయ వనరుల్లో పురోగతి పుంజుకున్నది. రాష్ట్ర ఆవిర్భావం సమయంలో 11వ ర్యాంకు ఉండగా ఇది ఇప్పుడు 6వ ర్యాంక్‌కు చేరింది. ఓపెన్ మార్కెట్ రుణ సేకరణలో తెలంగాణ 9వ స్థానంలో ఉంది.బడ్జెట్ అంచనాలకు ఈ లెక్కలన్నీ కీలకంగా మారాయి. రుణాల్లో అనేక అభివృ

దేశ సేవలో ఇండియన్ సెంట్రల్ ఎక్సైజ్ శాఖ

("సెంట్రల్ ఎక్సైజ్ దినం" సందర్భంగా)

1855లో భారత దేశంలో అతి పురాతన 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్' విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. భారత రెవిన్యూ, ఆర్థిక శాఖల పరిధిలో పని చేస్తున్న సెంట్రల్ ఎక్సైజ్ లేదా సెంట్రల్ జియస్‌టి విభాగం ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ టాక్స్, కస్టమ్స్ డ్యూటీ, నార్కొటిక్స్ డ్యూటీ, జియస్‌టి లాంటి పన్నులు వసూలు చేయడంతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రించే అతి ముఖ్యమైన కృషిని చేస్తున్నది. 24 ఫిబ్రవరి 1944న 'సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సాల్ట్ చట్టం-1944' ఏర్పడిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏటా 24 ఫిబ్రవరిన దేశవ్యాప్తంగా 'సెంట్రల్ ఎక్సైజ్ డే' నిర్వహిస్తున్నారు. ఈ రోజున సెంట్రల్ ఎక్సైజ్ శాఖ పట్ల సామాన్యులకు అవగాహన కల్పించే క్రమంలో భాగంగా సదస్సులు, కార్యశాలలు, విద్య, సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, అవార్డుల ప్రదానోత్సవాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. సెంట్రల్ ఎక్సైజ్ విభాగంలో విధులు నిర్వహించే ఉద్యోగుల సేవలను గుర్తించి, వారిని సన్మానించుకోవలసిన కనీస బాధ్యత దేశ పౌరుల మీద కూడా ఉందని మరువరాదు.

వస్తు ఉత్పత్తి పరిశ్రమల వ్యాపారాల్లో అవినీతిని కట్టడి చేయడం, పారదర్శకత పెంచడం, సత్సాంప్రదాయాలను నెలకొల్పడం, సంబంధిత చట్టాలను పటిష్టంగా అమలు చేయడం అనే గురుతర బాధ్యతలు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల మీద ఉంది. ఈ శాఖలో కస్టమ్స్ ఆక్ట్-1962, కస్టమ్స్ ట్రాఫిక్ ఆక్ట్-1975, సెంట్రల్ ఎక్సైజ్ ఆక్ట్-1944 మరియు సర్వీస్ టాక్స్ ఆక్ట్ లాంటి చట్టాలను గట్టిగా అమలు చేస్తూ, లంచగొండితనాన్ని నివారించడం సమర్థవంతంగా జరగాలి. ప్రస్తుతం గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జియస్‌టి) అమలు 01 జూలై 2017 నుంచి అమలులోకి వచ్చింది. పన్నుల వసూల్లు సమర్థవంతంగా జరిగితేనే పేదరిక నిర్మూలన, విద్య, వైద్యాలకు కేటాయింపులు పెరిగి దేశసమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని నమ్మాలి. ఈ శాఖలో నీతివంతమైన సేవలను అందించిన ఉద్యోగులను సన్మానించుకోవాలి. భారత ప్రభుత్వంలోని అన్ని శాఖలు బాధ్యతగా సేవలందిస్తేనే దేశం అభివృద్ధి పథంలో పయనించి స్వర్ణభారత నిర్మాణం సుసాధ్యమవుతుంది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

భాషా యోగ్యతా పత్రం సెల్ఫీ ప్రచారాన్ని ప్రారంభించిన విద్యా మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:సాంస్కృతిక వైవిధ్యాన్ని, బహు భాషావాదాన్ని ప్రోత్సహించడానికి, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని పెంపొందించడానికి విద్యా మంత్రిత్వ శాఖ 'భాషా సర్టిఫికెట్ సెల్ఫీ' అనే ప్రచారాన్ని ప్రారంభించింది.

భాషా సర్టిఫికెట్ సెల్ఫీ ప్రమేయంతో విద్యా మంత్రిత్వ శాఖ, ఓఎఉనీల అభివృద్ధి చేసిన భాషా సంగం మొబైల్ యాప్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. యాప్‌ని ఉపయోగించడం ద్వారా, ప్రజలు షెడ్యూల్ చేసిన 22 భారతీయ భాషలలో రోజువారీ ఉపయోగమయ్యే 100+ వాక్యాలు నేర్చుకోవచ్చు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రయత్నం , భారతీయ భాషల్లో ప్రాథమిక సంభాషణ నైపుణ్యాలు పొందేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దానిని సాధించడానికి, 75 లక్షల మంది ప్రాథమిక సంభాషణ నైపుణ్యాలు పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

'భాషా సర్టిఫికేట్ సెల్ఫీ' కార్యక్రమం ఛఉఖ్ఖజీబఖ్ఖజీఅవతీబితిఅఇజీబీమావశ్రీటతివ అనే హ్యాష్‌ట్యాగ్‌ని ఉపయోగించి వారి సోషల్ మీడియా ఖాతాల నుండి సర్టిఫికేట్‌తో కూడిన వారి సెల్ఫీని అప్‌లోడ్ చేయడానికి ప్రజలను ప్రోత్సహిస్తోంది.

విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ప్రమాణీకరించిన యోగ్యతాపత్రాన్ని స్వీకరించడానికి, వినియోగదారు ఆండ్రాయిడ్ తిూా వెర్షన్‌లలో అందుబాటులో ఉన్న మొబైల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి, షెడ్యూల్ ఐన 22 భారతీయ భాషల నుండి ఏదైనా భాషను ఎంచుకుని, అన్ని స్థాయిలను పూర్తి చేసి, పరీక్ష సర్టిఫికెట్ పొందాలి.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబరు 31న జరుపుకునే రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని భాషా సంగం మొబైల్ యాప్‌ను విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ప్రారంభించారు.

భాషా సంగం మొబైల్ యాప్‌ను ప్రారంభించిన సందర్భంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం 2020 భారతీయ భాషల ప్రమోషన్‌పై దృష్టి సారించే దృక్పథాన్ని వివరిస్తుంది. ముందుకు వెళుతున్నప్పుడు, అధికారిక క్రెడిట్-వర్నింగ్ సిస్టమ్‌తో భాషా అభ్యాసం ఒక నైపుణ్యంగా ప్రచారం అవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు

అడవిమార్గాన పాదయాత్ర.. శ్రీశైలానికి తరలివెళ్తున్న భక్తులు..

శ్రీశైలం, ఫిబ్రవరి 27:శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి. దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన శివస్వాములు, భక్తులు లక్షలాది సంఖ్యలో తరలివస్తున్నారు. శివరాత్రి సమీపిస్తుండటంలో రాయలసీమ కోస్తా తెలంగాణ కర్ణాటక ప్రాంతాల నుంచి మహిళలు వృద్ధులు చిన్నారులు మల్లన్న ప్రభో ఆదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. దేవస్థానం అధికారులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కాలినడకన వచ్చే భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు అనంతరం పాదయాత్ర భక్తుల కోసం అడవి మార్గంలో లో రాళ్లు రప్పలు లేకుండా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు దరి వెంబడి ట్రాక్టర్లతో నీరు చల్లడం వచ్చే భక్తులకు మార్గమధ్యలో అన్నదాన, ప్రసాదాలు ఏర్పాటు చేశారు.

అలాగే పలువురు దాతలు మజ్జిగ, పండ్లు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భకుల సౌకర్యాలపై దేవస్థానం ఈవో ఎస్.లవన్న ప్రత్యేక దృష్టి పెట్టడం సంతోషంగా ఉందని పలువురు భక్తులు తెలిపారు. శ్రీశైలంలో ఆదివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పుష్ప పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు- దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్.లవన్న తెలిపారు.

చిన వెంకన్నస్వామికి 'బంగారు ఊయల, పాదుకలు' - భారీ విరాళమిచ్చిన భక్తుడు

అమరావతి, ఫిబ్రవరి 27:ద్వారకా తిరుమలలోని చిన వెంకన్నస్వామికి ఓ భక్తుడు భారీ విరాళాన్ని ఇచ్చాడు. పశ్చిమగోదావరి జిల్లా ద్వారకా తిరుమలలోని చిన్నవెంకన్నస్వామికి ఓ భక్తుడు బంగారు ఊయలను కానుకగా ఇచ్చారు. కళ్లు మిరుమిట్లు తొలిపే దగదగలతో పసుపు వర్ణంలో ఆ బంగారు తూగుటయ్యాల మెరిసిపోయింది. ఉయ్యాలపై బంగారు నెమళ్లతో చెక్కబడి అత్యంత రమణీయంగా కనువిందు చేసింది. హనుమాన్ జంక్షన్‌కు చెందిన పర్వతనేని పాండురంగారావు అనే భక్తుడు 17 లక్షల రూపాయల వ్యయంతో బంగారు పూతతో చేయబడిన ఊయలతో పాటు బంగారు పాదుకలను వెంకన్నకి సమర్పించుకున్నారు. ముందుగా వాటిని ఆలయ జంట గోపురాల వద్దనుండి అనివెట్టి మండపం మీదుగా తూర్పు రాజ గోపురం నుండి ప్రదానాలయంలోకి తీసుకువచ్చారు. అక్కడ ఆలయం చుట్టూ ప్రదక్షిణ జరిపి బంగారు ఊయలను, పాదుకలను స్వామివారికి సమర్పించారు. అనంతరం దాత పాండురంగారావు స్వామి అమ్మవార్లను దర్శించుకున్ని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. "పెద్దతిరుపతి"లో తీర్చుకోవడానికి మ్రొక్కిన మ్రొక్కును "చిన్నతిరుపతి"లో తీర్చుకున్నా అదే ఫలం లభిస్తుంది. కాని చిన్నతిరుపతిలో తీర్చుకోవడానికి మ్రొక్కిన మ్రొక్కును చిన్నతిరుపతిలోనే తీర్చుకోవాలని స్థానికంగా భక్తుల నమ్మకం.

పరిపాలన , అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో ప్రముఖ దేశంగా మారిన భారత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:పరిపాలన , అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో భారతదేశం ఒక ప్రముఖ దేశంగా మారిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీటీవై) సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. డ్రాఫ్ట్ నేషనల్ డేటా సెంటర్ , క్లౌడ్ పాలసీపై పరిశ్రమ సంప్రదింపుల సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

డేటా సెంటర్ క్లౌడ్ కార్యకలాపాల్లో స్వదేశీ ప్లాట్ ఫారమ్ లు/పరిష్కారాల వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ విధానం లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఇంధన సమర్థవంతమైన, స్థిరమైన , గ్రీన్ డేటా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఈ విధానాన్ని ఉద్దేశించినట్టు ఆయన పేర్కొన్నారు..జాతీయ డేటా సెంటర్ తో పాటు, భారత దేశ కేంద్రిత క్లౌడ్ స్పేస్ కూడా అవసరమని

ఆయన అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం పరిశ్రమల నుండి వచ్చే ఆలోచనలు ఆ లు స్వీకరించడానికి, దేశ అభివృద్ధికి అవసరమైన మార్పులు చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

జాతీయ డేటా సెంటర్ పై ముసాయిదా విధానం- 2027 నాటికి 2000మెగావాట్ల సామర్థ్య జోడింపుతో దేశంలో అంచనా వేసిన డేటా సెంటర్ సామర్థ్యంలో వృద్ధిని వేగవంతం చేయాలని ఉద్దేశిస్తున్నట్టు మీటీ జాయింట్ సెక్రటరీ శ్రీ అమితేష్ కుమార్ సిన్హా తెలిపారు.

ప్ర స్తుతం భారత దేశం డేటా సెంటర్లకు 499 మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉండగా, ఇది 2023 నాటికి 1007 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేసినట్టు ఆయన తెలిపారు.

ఐదు మెగావాట్ల డేటా సెంటర్ (ఐటి , ఐటి యేతర) ఏర్పాటు కోసం కాంపోనెంట్ వారీగా ఖర్చు వివరాలు, నిర్మాణానికి ముందు, నిర్మాణ సమయం లోనూ, నిర్మాణం తరువాత డేటా కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ప్రాజెక్టు దశలతో పాటు ఉమ్మడి అనుమతుల జాబితా పైన చర్చించారు.

స్థానిక విలువ జోడింపునకు ప్రోత్సాహకాన్ని అందించడంతో సహా వివిధ సూచనలపై కూడా చర్చించారు. భౌతిక , వర్చువల్ విధానాల్లో జరిగిన ఈ సంప్రదింపులలో సుమారు 300 మంది పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలోని బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రచురించిన పుస్తకాలను విడుదల చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద రాయ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బిపిఆర్‌డి) ప్రచురించిన పుస్తకాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద రాయ్ ఈరోజు న్యూఢిల్లీలో విడుదల చేశారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ప్రత్యేక కార్యదర్శి (అంతర్గత భద్రత) శ్రీ వి.ఎస్. కౌముది మరియు బిపిఆర్‌డి డైరెక్టర్ జనరల్ శ్రీ బాలాజీ శ్రీవాస్తవతో పాటు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు పోలీసు శాఖలోని పలువురు సీనియర్ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మన పోలీసు బలగాల ముందు ఉద్భవిస్తున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు బిపిఆర్‌డి కట్టుబడి ఉందని హోం శాఖ సహాయ మంత్రి తన ప్రసంగంలో చెప్పారు. 2021-22 నుండి 2025-26 కాలానికి మొత్తం రూ.26,275 కోట్ల కేంద్ర ఆర్థిక వ్యయంతో పోలీసు బలగాల ఆధునీకరణ గొడుగు పథకానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఆమోదం తెలిపిందని శ్రీ నిత్యానంద రాయ్ తెలిపారు. రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల పోలీసు బలగాల ఆధునీకరణ మరియు పనితీరు మెరుగుదల కోసం కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా చొరవలో భాగంగా ఇది కొనసాగుతోంది.

దేశంలో శాంతిభద్రతలు, అంతర్గత భద్రత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకుంటున్న పోలీసులు, డ్రగ్స్ నియంత్రణ, పటిష్టమైన ఫోరెన్సిక్ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా నేర న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది దోహదపడుతుందని ఆయన అన్నారు.

శ్రీ నిత్యానంద రాయ్ మాట్లాడుతూ బిపిఆర్‌డి అనేది హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ముఖ్యమైన సంస్థ మరియు భారత పోలీసు బలగాల యొక్క ముఖ్యమైన అవసరం. పోలీసింగ్‌లో అత్యుత్తమ పద్ధతులు మరియు ప్రమాణాలను ప్రోత్సహించడంలో బ్యూరో దేశానికి తన నిబద్ధతతో కూడిన సేవలో ఇటీవలే 51 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. బ్యూరో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది మరియు సాంకేతికతకు సంబంధించిన జ్ఞానం మరియు విషయాలను అందించడానికి మరియు నేరాల నివారణ మరియు దర్యాప్తు కోసం సమర్థవంతమైన మరియు వేగవంతమైన నిర్ణయాలు మరియు కొత్త పద్ధతులను తీసుకోవడంలో పోలీసు సంస్థలకు సహాయం చేయడానికి నిరంతరం కృషి చేస్తుంది.

విడుదలైన మొత్తం ఆరు పుస్తకాల గురించిన సంక్షిప్త సారాంశాన్ని బిపిఆర్‌డి డైరెక్టర్ జనరల్ అందించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి తెలిపారు. ప్రమాణాలు మరియు ఉత్తమ అభ్యాసాలను ప్రోత్సహించడంలో ఇది ఒక ముఖ్యమైన పని, ఇది లేనప్పుడు ఏ సంస్థ సవాళ్లను ఎదుర్కోదు. ఈరోజు విడుదలైన ఆరు పుస్తకాలలో మూడింటిని భోపాల్‌లోని సెంట్రల్ పోలీస్ ట్రైనింగ్ అకాడమీ ప్రచురించింది, ఇది మన అకాడమీల పట్ల మనకున్న విశ్వాసాన్ని స్పష్టంగా బలపరుస్తుంది. ప్రపంచ స్థాయి శిక్షణ మరియు చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీల సామర్థ్యాన్ని పెంచడంలో అకాడమీ విశేషమైన పని చేస్తోందని అని చెప్పారు.సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం పోలీసు బలగాల ముందున్న అత్యవసర కర్తవ్యమని, అయితే అంతకు ముందు సైబర్ నేరాల దర్యాప్తులో చురుకైన మరియు ప్రభావవంతమైన పాత్రను పోషించేలా గ్రౌండ్ లెవల్‌లో మన బలగాలకు శిక్షణ ఇవ్వడం కూడా అంతే ముఖ్యం అని శ్రీ నిత్యానంద రాయ్ అన్నారు. "సైబర్ క్రైమ్ సే పరిచయ్" పుస్తకాన్ని హిందీలో ప్రచురించడం వల్ల అభివృద్ధి చెందుతున్న సైబర్ నేరాల గురించి సమాచారాన్ని అందించడంలో మరియు జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో దాని ఉద్దేశ్యం ఉపయోగపడుతుందని శ్రీ రాయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యూరో పరికరాల నిర్వహణ కోసం పోలీసు బలగాల కోసం సిద్ధంగా ఉన్న గణన యొక్క అవసరాలను తీర్చగల సాధనాల సేకరణను కూడా ప్రచురించింది. ఈ చాలా ముఖ్యమైన మరియు సంబంధిత ప్రచురణలను ప్రచురించినందుకు డైరెక్టర్ జనరల్ మరియు బ్యూరో సిబ్బంది అందరికి హోం శాఖ సహాయ మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐఎన్ఎస్ విశాఖ యుద్ధ నౌకను జాతికి అంకితం చేసిన సీఎం జగన్..

అమరావతి, ఫిబ్రవరి 27:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ విశాఖ తూర్పు నౌక దళ కేంద్రంలో పర్యటించారు. తూర్పు నావికా దళం ముఖ్యమంత్రికి గౌరవ వందనం చేసింది. అనంతరం విశాఖ తూర్పు నావికా దళ కేంద్రంలో పర్యటించారు ముఖ్యమంత్రి. నేవల్ డాక్ యార్డులో INS విశాఖ యుద్ధ నౌకను, . జలాంతర్గామి INS వేలను జగన్ సందర్శించారు. తర్వాత ఐఎన్ఎస్ విశాఖ యుద్ధ నౌకను సీఎం జాతికి అంకితం చేశారు.

ఆర్కే బీచ్‌లో నేవీ నేతృత్వంలోని మిలన్ ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌ను ముఖ్యమంత్రి కాసేపట్లో ప్రారంభించనున్నారు. గంటన్నర పాటు సముద్ర, గగనతల విన్యాసాలను సీఎం జగన్ వీక్షించనున్నారు. ఈ కార్యక్రమానికి 39 దేశాల నుండి ప్రతినిధులు, 13 దేశాల నుండి యుద్ధ నౌకలు హాజరు కానున్నాయి.

రూ. 1,364.88 కోట్ల ఆర్థిక వ్యయంతో ఇమ్మిగ్రేషన్ వీసా ఫారినర్స్ రిజిస్ట్రేషన్ ట్రాకింగ్ (విదేశీయుల వలస వీసా నమోదు పద్ధతి - ఐవిఎఫ్ఆర్‌టి) మార్చి 31, 2026 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: రూ. 1,364.88 కోట్ల ఆర్థిక వ్యయంతో ఇమ్మిగ్రేషన్ వీసా ఫారినర్స్ రిజిస్ట్రేషన్ ట్రాకింగ్ (విదేశీయుల వలస వీసా నమోదు పద్ధతి - ఐవిఎఫ్ఆర్‌టి) పథకాన్ని మార్చి, 31, 2021 కాలపరిమితిని ఐదేళ్ళపాటు - ఏప్రిల్ 1, 2021 నుంచి మార్చి 31, 2026 వరకు పొడిగించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ ఆమోద ముద్ర వేసింది.

వలసలు, వీసా సేవలను తాజాఅరుస్తూ, ఆధునికరించడమన్న ఐవిఎఫ్ఆర్‌టి కీలక లక్ష్యం పట్ల మోడీ ప్రభుత్వ నిబద్ధతను ఈ పథకం కొనసాగింపు పట్టి చూపుతుంది. కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శనంలో ఈ పథకం ద్వారా జాతీయ భద్రతను బలోపేతం చేయడంతో పాటుగా చట్టబద్ధంగా వచ్చిన ప్రయాణీకులకు సమీకృత సేవలందించే సురక్షిత చట్రాన్నిఅందించే లక్ష్యంతో హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పని చేయనుంది.

ఈ ప్రాజెక్టు అంతర్జాతీయంగా వ్యాపించి ఉండటమే కాక, ఇమ్మిగ్రేషన్, వీసా జారీ, విదేశీయుల నమోదు, భారత్‌లో వారి కదలికలను అనునరించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 192 అంతర్జాతీయ మిషన్లను, భారత్‌లోని108 ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్టులు (ఐసిపిలు), 12 విదేశీయుల ప్రాంతీయ నమోదు అధికారులు (ఎఫ్ఆర్ఆర్ ఒ), కార్యాలయాలు, 700కు పైగా విదేశీయుల నమోదు అధికారులు (ఎఫ్ఆర్ఒ)లు, దేశవ్యాప్తంగా ఉన్న పోలీసు సూపరింటెండ్లు (ఎస్‌పిలు) / డిప్యూటీ కమిషనర్స్ ఆఫ్ పోలీస్ (డిసిపిలు)లను జోడించి, విధులను అనుకూలపరిచే లక్ష్యంతో పని చేస్తోంది.

ఐవిఎఫ్ఆర్‌టి ప్రారంభమైన తర్వాత, జారీ చేసిన వీసా, ఒసిఐ కార్డుల సంఖ్య 2014లో 44.43 లక్షల నుంచి 2019లో 64.59 లక్షలుగా , 7. 7 శాతం వార్షిక కాంపౌండ్ వృద్ధి రేటు (సిఎజిఆర్)తో పెరిగింది. వీసా జారీకి పట్టే ప్రక్రియ సమయాన్ని 15 నుంచి 30 రోజుల (ఐవిఎఫ్ఇఆర్‌టి కాలానికి ముందు) సమయాన్ని ఈ-వీసాలకు గరిష్టంగా 72 గంటలకు తగ్గించారు. దీనితో 24 గంటలలో 95 శాతం ఈ-వీసాలు జారీ అవుతున్నాయి. దీనితో భారత్ నుంచి ఇతర దేశాలకు, అటు నుంచి భారత్‌కు అంతర్జాతీయ రద్దీ 3.71 కోట్ల నుంచి గత 10 ఏళ్ళల్లో 7.5 కోట్లకు, 7.2 శాతం సిఎజిఆర్ తో పెరిగింది.

జూటా పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి

కరీంనగర్ ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): బడా జూటా పార్టీ బిజెపి కుట్రలను తిప్పికొట్టాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ టీఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా టీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గులాబి సైనికులు బిజెపి అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారని చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి సహకరించకున్నా పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామన్నారు. దేశ రాజకీయాల్లో కెసిఆర్ ముఖ్య భూమిక పోషించనున్నారన్నారు.

ఆరు రాష్ట్రాల్లో పట్టణ స్థానిక సంస్థలకు రూ.1,348.10 కోట్ల గ్రాంటు విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ విభాగం పట్టణ స్థానిక సంస్థలకు అందించడానికి 6 రాష్ట్రాలకు రూ.1348.10 కోట్ల గ్రాంట్లు విడుదల చేసింది. గ్రాంట్లు విడుదలైన రాష్ట్రాలు జార్ఖండ్ (రూ. 112.20 కోట్లు), కర్ణాటక (రూ. 375 కోట్లు), కేరళ (రూ. 168 కోట్లు), ఒడిశా (రూ. 411 కోట్లు), తమిళనాడు (రూ. 267.90 కోట్లు) మరియు త్రిపుర (రూ.14 కోట్లు). విడుదల చేసిన గ్రాంట్లు కంటోన్మెంట్ బోర్డ్‌లతో సహా నాన్-మిలియన్ ప్లస్ సిటీస్ (ఎన్ ఎం పి సిలు) కోసం ఉద్దేశించబడ్డాయి.

15వ ఆర్థిక సంఘం 2021-22 నుండి 2025-26 వరకు తన నివేదికలో పట్టణ స్థానిక సంస్థలను రెండు వర్గాలుగా విభజించింది: (ఎ) మిలియన్-ప్లస్ పట్టణ సముదాయాలు/నగరాలు (ఢిల్లీ మరియు శ్రీనగర్ మినహా), మరియు (బి) అన్నీ ఒక మిలియన్ కంటే తక్కువ జనాభా ఉన్న ఇతర నగరాలు మరియు పట్టణాలు (మిలియన్ ప్లస్ కాని నగరాలు). 15వ ఆర్థిక సంఘం వారికి ప్రత్యేక గ్రాంట్‌లను సిఫార్సు చేసింది. నాన్-మిలియన్ ప్లస్ నగరాల కోసం కమిషన్ సిఫార్సు చేసిన మొత్తం గ్రాంట్‌లలో, 40% ప్రాథమిక (అన్‌టైడ్) గ్రాంట్ మరియు మిగిలిన 60% టైడ్ గ్రాంట్. జీతం చెల్లింపు మరియు ఇతర స్థాపన ఖర్చులు మినహా, ప్రాథమిక గ్రాంట్లు (అన్‌టైడ్) స్థాన నిర్దిష్ట అవసరాల కోసం ఉపయోగించబడతాయి..

మరోవైపు, ప్రాథమిక సేవల డెలివరీకి మద్దతు ఇవ్వడం మరియు బలోపేతం చేయడం కోసం మిలియన్ ప్లస్ కాని నగరాల కోసం టైడ్ గ్రాంట్లు విడుదల చేయబడతాయి. మొత్తం టైడ్ గ్రాంట్‌లో, 50% 'శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ ఉ అర్బన్ అఫైర్స్ అభివృద్ధి చేసిన స్టార్ రేటింగ్‌ల కోసం కేటాయించబడింది. మిగిలిన 50% 'తాగునీరు, వర్షపు నీటి సంరక్షణ మరియు నీటి రీసైక్లింగ్'తో ముడిపడి ఉంది. టైడ్ గ్రాంట్లు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల కింద పారిశుధ్యం మరియు తాగునీటి కోసం కేంద్రం మరియు రాష్ట్రం కేటాయించిన నిధుల కంటే పట్టణ స్థానిక సంస్థలకు అదనపు నిధుల లభ్యతను నిర్ధారించడానికి మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పౌరులకు నాణ్యమైన సేవలను అందించడానికి ఉద్దేశించబడ్డాయి. నాన్-మిలియన్ ప్లస్ సిటీలకు గ్రాంట్‌లుగా భారత ప్రభుత్వం ఇప్పటివరకు మొత్తం రూ.10,699.33 కోట్లను రాష్ట్రాలకు విడుదల చేసింది. గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ గ్రాంట్‌లను విడుదల చేస్తుంది.

ఉక్రెయిన్ కి భారీ విరాళం- రూ. 65కోట్లు ప్రకటించిన జపాన్ కుబేరుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:జపాన్ కుబేరుడు హిరోషి మికిటానీ ఉక్రెయిన్ దేశానికి భారీ విరాళాన్ఇన ప్రకటించారు. ఈ-కామర్స్ సంస్థ రాకుటెన్ వ్యవస్థాపకుడైన మికిటానీ? యుద్ధంలో నలిగిపోతున్న ఉక్రెయిన్ కు రూ.65 కోట్లు అందిస్తున్నట్టు ప్రకటించారు. మికిటానీ రష్యా దురాక్రమణను ప్రజాస్వామ్యానికి సవాలుగా అభివర్ణించారు. ఈ మేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలన్ స్కీకి లేఖ రాశారు. హింస కారణంగా ప్రభావితమైన ఉక్రెయిన్ ప్రజల పట్ల సౌహార్ద చర్యగా ఈ విరాళం ఇస్తున్నానని తెలిపారు. కాగా, 2019లో తాను కీవ్ ను సందర్శించానని, జెలన్ స్కీతోనూ భేటీ అయ్యానని మికిటానీ వెల్లడించారు. ప్రస్తుత సంక్షోభిత పరిస్థితుల్లో తాను ఉక్రెయిన్ ప్రజల పక్షాన నిలుస్తున్నట్టు వివరించారు. శాంతియుత, ప్రజాస్వామ్య దేశమైన ఉక్రెయిన్ ను అన్యాయంగా అణచివేసే ప్రయత్నం చేయడం తనను ఆవేదనకు గురిచేస్తోందని, ప్రజాస్వామ్యానికి ఇది విఘాతం అని పేర్కొన్నారు. త్వరలోనే ఈ అంశాన్ని రష్యా, ఉక్రెయిన్ శాంతియుతంగా పరిష్కరించుకుంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాహుల్ నివాసంలో కీలక భేటీ.. డిసెంబర్‌లో కాంగ్రెస్ కొత్త చీఫ్ ఎంపిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:క

రేవంత్‌ని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరాలి: బాల్క సుమన్

హైదరాబాద్, ఫిబ్రవరి 27:టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జోకర్ లా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బాల్కసుమన్ విమర్శించారు. పరిగిలో రేవంత్ కల్లు తాగిన కోతి లా వ్యవహరించారని అన్నారు. వ్యవసాయం గురించి కాంగ్రెస్ మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించడమే అని పేర్కొన్నారు. రేవంత్ కమెడియన్ లా మారిపోయారని, తెలంగాణ సమాజం ఆయనను చూసి నవ్వుతోందని ఎద్దేవా చేశారు. చంచల్ గూడ జైలులో చిప్పకూడు తిన్నప్పటి నుంచి చిప్ దొబ్బినట్లుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిని ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలని.. చికిత్సకు అయ్యే ఖర్చును కూడా మేమే భరిస్తామని అన్నారు.

రేవంత్ తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ లేరన్న బాల్క సుమన్.. సమైక్య వాదుల చెప్పులు మోశారని ఆరోపించారు. రేవంత్ నోటి వెంట కుంభ కోణాలు తప్ప మరో పదం రావడం లేదన్నారు. రేవంత్ కు విషయ పరిజ్ఞానం లేదన్నారు. ఈ మధ్య రేవంత్ మాట్లాడిన ఇంగ్లీష్ ను చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇంగ్లీష్ కు ట్యూటర్ ను పెట్టుకుంటే మంచిదని, బట్లర్ ఇంగ్లీష్ ను భరించ లేకపోతున్నారన్నారు. సత్య నాదెళ్ల ఏ సంస్థకు ఇవనీ నో కూడా రేవంత్ కు తెలియదన్నారు. రేవంత్ కు నాయకుడు అఖిల భారత పప్పు అయితే.. రేవంత్ తెలంగాణకు పప్పుగా తయారయ్యాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ కాంగ్రెస్ లో రేవంత్ ను ఎవ్వరూ పట్టించు కోవడం లేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ కు ఉరి తాడు బిగించే రోజులు ఎంతో దూరం లేదని హెచ్చించారు.

ఉక్రెయిన్‌పై రష్యా దాడి దారుణం : ట్రంప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ఉక్రెయిన్ విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తెగ మెచ్చుకున్న విషయం తెలిసిందే. తీరా? ఆదివారం నాటికి రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై అదే ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఆయన అధికార గణంపై కూడా ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు చేయడం అత్యంత పాశవికమని ఆక్షేపించారు. కన్జర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్‌లో ట్రంప్ మాట్లాడుతూ? పై వ్యాఖ్యలు చేశారు. ఈ దాడులను తాను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది అత్యంత భయంకరమైన సంఘటనగా అభివర్ణించారు. ఉక్రెయిన్ పై రష్యా దాడి చేయడం అత్యంత భీతిగొలిపే విషయం. ఇలాంటి దౌర్జన్యం, దుశ్చర్య, భీతిగొలిపే అంశం ఎప్పటికీ జరగనేకూడదు. ఉక్రెయిన్ ప్రజల యోగక్షేమాల కోసం ప్రార్థనలు చేస్తున్నాం అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

ఇంతటి భయంకర, భీతిగొలిపే పరిస్థితుల్లో కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చూపిస్తున్న ధైర్యం, తెగువ ఎంతో ప్రశంసనీయమని ట్రంప్ పేర్కొన్నారు. అయితే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా తనకు సన్నిహిత సంబంధాలే వున్నాయని, తాను గనక అధికారంలో వుంటే ఇలా జరిగేది కాదని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఓ తబలాను వాయించినట్లుగా పుతిన్ అమెరికా అధ్యక్షుడు బిడెన్‌ను వాయిచేస్తున్నారని ట్రంప్ ఘాటు విమర్శలు చేశారు.

దొహెట్స్క్, లుహాన్స్క్‌లను స్వతంత్ర ప్రాంతాలుగా గుర్తిస్తూ పుతిన్ తీసుకున్న నిర్ణయం పుతిన్ మేధస్సుకు నిదర్శనమని అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ కొద్ది రోజుల క్రిందటే తెగ మెచ్చుకున్నారు. ఈ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి రష్యా సేనలను పంపించడాన్ని కూడా ట్రంప్ సమర్థించారు. పుతిన్‌తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, పుతిన్ గురించి తనకు బాగా తెలుసన్నారు. తాను గనక అధికారంలో ఉంటే ఇలా జరిగేది కాదని ట్రంప్ చెప్పుకొచ్చారు.

ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణమే లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 27:: నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ తెలిపారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, పాపారాయుడు కాలనీల్లో రూ. కోటితో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావుతో కలిసి విప్ గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భా స్కర్, చంద్రకాంత్‌రావు,చంద్రారెడ్డి, నాగేశ్వర్‌రావు, ఇబ్ర హీం, నాయుడు, శ్రీధర్‌రెడ్డి, అబ్బులు, ఖయ్యూం, ప్రసాద్, శెట్టి, అంజి, సత్తయ్య, విఠల్, తిరుపతి, మహేశ్,ఎర్రన్న , భాస్కర్, పద్మశ్రీ , జ్యోతి, సువర్ణ, కవిత, లావణ్య పాల్గొన్నారు.

కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్‌కు చెందిన ప్రభుదాస్‌కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 2 లక్షల ఆర్థిక ఎల్‌వోసీ పత్రాలను, కూకట్‌పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీకి చెందిన శ్రీనివాసప్రసాద్‌కు మంజూరైన రూ. 2.50లక్షల చెక్కును కార్పొరేటర్లు శ్రీనివాసరావు, సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి ఎమ్మెల్యే వారికి అందజేశారు.

గచ్చిబౌలి డివిజన్ నానక్‌రామ్ గూడలో నెలకొన్న పలు సమస్యలతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఆధ్వర్యంలో కాలనీ వాసులు విప్ గాంధీని ఆయన నివాసంలో శనివారం కలిసి వినతి పత్రం సమర్పించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

హైదరాబాద్, ఫిబ్రవరి 27:కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి అమలు చేస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం చైర్మన్ కొండల్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదన్నారు. ఇప్పటి వరకు పంచాయతీల పాలనలో ఉన్న గ్రామాలను ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీలుగా ప్రకటించి, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని చెప్పారు. ప్రత్యేక నిధులు కేటాయించి మున్సిపాలిటీల్లో తాగునీరు, డ్రైనేజీ, వైకుంఠధామాల అభివృద్ధి, రోడ్లు, విద్యుత్, భవనాలు, పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. పాలకవర్గాలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. 2022-2023 సంవత్సరానికి గాను రూ. 36 కోట్ల, 76లక్షల, 46వేల అంచనా బడ్జెట్‌కు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ సురేశ్, కౌన్సిలర్లు మహేశ్ , ధనలక్ష్మి, రాజశేఖర్, సాయిరెడ్డి, శైలజ, హిమ, బాల్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, లక్ష్మి, హరిప్రసాద్, రవీందర్, పోచమ్మ, సరిత, సుధాక్ష్మి, మమత, కోఆప్షన్ సభ్యులు అక్రంఅలీ, శకుంతల, శంకర్, మేనేజర్ నర్సింహులు పాల్గొన్నారు.

"భారతదేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులకు గుర్తింపు- ఆవిష్కరణలు కీలకం" అనే అంశంపై ఒకరోజు సదస్సు నిర్వహించిన ఆర్‌బిఐ, యుఐడిఎఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:కోవిడ్ మహమ్మారి ప్రభావంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. పని విధానం, లావాదేవీలు నిర్వహణ విధానం ఆఫ్‌లైన్ నుంచి ఆన్‌లైన్ కి మారడం, సమస్యలు ఎదురైనప్పటికీ అంతరాయం లేకుండా సేవలను అందించడం వంటి భారీ మార్పులను చూసింది. డిజిటల్ లావాదేవీల నిర్వహణ, డిజిటల్ సేవలను అందించేందుకు ప్రజలు, ఖాతాదారులను గుర్తించి, లావాదేవీలను అనుమతించడం లాంటి అంశాలను అమలు చేసేందుకు బిఎఫ్ఎస్ఐ వంటి మైఖ్యమైన రంగాలు అత్యాధునిక సాంకేతికతను అమలు చేయడం ప్రారంభించి పెను మార్పలకు శ్రీకారం చుట్టాయి. ఆర్థిక సేవలను సులువుగా పొందేందుకు ప్రజలు తమకు అందుబాటులో ఉన్న మార్గాలను గుర్తించే విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది.

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి ఇచ్చిన ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం అవసరమైన వ్యూహాన్ని ఖరారు చేసి దీనికి శక్తి మరియు సామర్థ్యాలను గుర్తించే లక్ష్యంతో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) మరియు రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా 24 ఫిబ్రవరి 2022న కర్ణాటకలో బెంగళూరులో "భారతదేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులకు గుర్తింపు- ఆవిష్కరణలు కీలకం" అనే అంశంపై ఒక రోజు సదస్సు నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ శ్రీ టి. రబీ శంకర్, యుఐడిఎఐ సిఇఓ డాక్టర్ సౌరభ్ గార్గ్. రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ చైర్‌పర్సన్ క్రిస్ గోపాలకృష్ణన్, రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ సిఈఓ రాజేష్ బన్సాల్, పరిశ్రమలు, అగ్ర ఫిన్‌టెక్ కంపెనీలు మరియు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రధాన ఉపన్యాసం ఇచ్చిన ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ శ్రీ టి. రబీ శంకర్ చెల్లింపుల రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే అంశంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఆర్థిక రంగంలో ముఖ్యంగా ఆర్థిక సంబంధిత రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఆర్‌బిఐ చర్యలు అమలు చేస్తున్నదని అన్నారు. ఆర్‌బిఐహెచ్‌ని సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసి ,బ్యాంకింగ్ రంగంలో ఆవిష్కరణలను సులభతరం చేయాలన్న లక్ష్యంతో ఆర్‌బిఐహెచ్‌ని ఆర్‌బిఐ ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. , భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు ఇప్పటికీ ఫీచర్ ఫోన్‌లను ఉపయోగిస్తున్న అంశాన్ని ఆయన గుర్తు చేశారు. ఖర్చులను తగ్గించడం, వినియోగదారుల సేవలు మెరుగుపరచడం మరియు ఆర్థిక సేవల పరిధిని విస్తరించి మధ్యవర్తిత్వ సామర్థ్యాన్ని మెరుగువరిచేందుకు ఫిన్‌టెక్ ఉపయోగపడుతుందని అన్నారు. సిబిడిసి అంశాన్ని ప్రస్తావించిన రబీ శంకర్ దీని ద్వారా ఇతర దేశాల్లో కూడా చెల్లింపులు చేయవచ్చునని వివరించారు. అన్ని దేశాలు తమ సొంత సిబిడిసి లను అభివృద్ధి చేస్తే, తక్షణమే మరియు అతి తక్కువ ఖర్చుతో సరిహద్దులు దాటి లావాదేవీలు నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

యుఐడిఎఐ సిఇఓ డాక్టర్ సౌరభ్ గార్గ్ మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజల జీవితాల్లో ఆధార్ ప్రాథమిక మార్పు తెచ్చిందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఆధార్ గణనీయమైన మార్పులు తెచ్చిందని అన్నారు. డిజిటల్ గుర్తింపు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వచ్చి ప్రధాన సంస్కరణలు మరియు ప్రభుత్వ పథకాలలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం, ప్రభుత్వ పథకాలను విశ్లేషించడం మరియు డిజిటల్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం లాంటి భవిష్యత్తు అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆధార్ 2.0 కు యుఐడిఎఐ రూపకల్పన చేస్తున్నదని డాక్టర్ సౌరభ్ గార్గ్ వివరించారు.

రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ చైర్‌పర్సన్ క్రిస్ గోపాలకృష్ణన్ 130 కోట్ల భారతీయుల ప్రయోజనలను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలు జరగాలని అన్నారు. దీనికోసం ప్రజా వేదిక ఆధారంగా ప్రైవేట్ ఆవిష్కరణలను రూపొందించాలని సూచించారు. ఈ వేదిక స్వతంత్రంగా మరియు నిష్పక్షపాతంగా లాభాపేక్ష లేని సంస్థగా పనిచేయాలని అన్నారు. దీనిని ప్రభుత్వం లేదా లాభాపేక్ష లేని సంస్థ నిర్వహించాలని అన్నారు. అసమానత లేకుండా ప్రజలందరికి సమానంగా, తక్కువ ఖర్చుతో సేవలను అందుబాటులోకి తెచ్చి వారి జీవన నరళిని సాంకేతికత సహకారంతో మాత్రమే పరిష్కారాలను అందించవచ్చునని ఆయన వివరించారు.

ఆర్‌బిఐహెచ్ సిఇఒశ్రీ రాజేష్ బన్సాల్ తన ప్రసంగంలో ఆర్‌బిఐహెచ్ నినాదం ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇంపాక్ట్ అనేది విజన్‌పై ఆధారపడి ఉందని అన్నారు. ఆర్థిక చేరిక ద్వారా ఆర్థిక అవకాశాలను మెరుగు పరచడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆర్థిక వ్యవస్థ భాగస్వాములకు అవకాశాలను అందించేందుకు ఆర్‌బిఐహెచ్ ఒక వేదికగా పనిచేస్తుందని అన్నారు.

సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థ అనేక ప్రక్రియలు, భారీ పాలనా వ్యవస్థతో సాగింది. ఇదే సమయంలో సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను కలిగి, భారీ లావాదేవీలతో అపారమైన అనుభవం, విలువ, జ్ఞానాన్ని, సమాచారాన్ని కూడా కలిగి ఉంది. చట్టబద్ధమైన నియంత్రణ పరిధిలో ఫిన్‌టెక్‌లతో భాగస్వామ్యమయ్యే బ్యాంకులు పురోగతిని సాధించగలుగుతాయి. ఫిన్‌టెక్ సంస్థలను బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు తమ భాగస్వాములుగా పరిగణించాలి.

ఫేషియల్ అథెంటికేషన్, స్మార్ట్‌ఫోన్ ఆధారిత ప్రమాణీకరణ, ఆర్థిక రంగంలో బ్లాక్‌చెయిన్ వాడకం వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతపై నిపుణులు చర్చించారు. ఈ కెవైసి లాంటి సమాచార భాగస్వామ్యం ప్రక్రియలను సులభంగా మరియు ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడానికి మార్గాలను చర్చించారు.

ఓపెన్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆధార్ 2.0లో భాగంగా ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీ అప్‌గ్రేడ్, ఆర్థిక రంగానికి ఆధార్ ఆధారిత సేవలను మెరుగుపరచడంపై కూడా చర్చ జరిగింది. అగ్రశ్రేణి భారతీయ ఫిన్‌టెక్ సంస్థల ప్రతినిధులు, గుర్తింపు ధృవీకరణ మరియు చెల్లింపుల రంగానికి చెందిన అంకుర సంస్థలు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు ఆధార్ 2.0 ఎలా ఉండాలన్న అంశంపై తమ అభిప్రాయాలను వివరించారు. సమాచార గోప్యతా బిల్లు నేపథ్యంలో దేశంలో సమాచార గోప్యత మరియు సమాచార నిర్వహణపై కూడా చర్చలు జరిగాయి. తమకు అవసరమైన ఆర్థిక సేవలను, అనవసరమైన అంశాలను సులువుగా తాము ఉన్న ప్రాంతం నుంచి గుర్తించి తక్కువ సమయంలో సేవలను పొందే అవకాశం ప్రజలకు కల్పించిన సమయంలో దేశం గణనీయమైన పురోగతి సాధించగలుగుతుంది.

ఆర్థిక సేవలలో డిజిటల్ గుర్తింపును అమలు చేయడం, సువరిపాలన, అనుమానాలు, సందేహాలకు తావు లేని ఆర్థిక సేవలను అందించి ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తెచ్చేందుకు అమలు చేయాల్సిన చర్యలపై సదస్సు ఒక స్పష్టమైన అవగాహనతో సమావేశం ముగిసింది.

రక్షణ రంగంలో ఆత్మనిర్భరతపై ఇటీవల కొన్నేళ్లలో వహిస్తున్న శ్రద్ధ అనేది బడ్జెటులో స్పష్టంగా కనిపించింది- ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:బడ్జెటు లో చేసిన ప్రకటన ల సందర్భం లో 'ఆత్మనిర్భరత ఇన్ డిఫెన్స్ – కాల్ టు యాక్షన్' (రక్షణ రంగం లో స్వయంసమృద్ధి– కార్యాచరణ కై పిలుపు) అనే శీర్షిక తో ఏర్పాటైన ఒక వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. వెబినార్ ను రక్షణ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ప్రధాన మంత్రి ప్రసంగించిన బడ్జెటు సమర్పణ అనంతరం నిర్వహిస్తున్నటువంటి వెబినార్ ల వరుస లో ఈ వెబినార్ నాలుగో వెబినార్.

'ఆత్మనిర్భరత ఇన్ డిఫెన్స్ – కాల్ టు యాక్షన్' పేరు తో ఏర్పాటైన ఈ వెబినార్ యొక్క ఇతివృత్తం దేశ ప్రజల భావన ను సూచిస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. రక్షణ రంగం లో స్వయంసమృద్ధి ని పటిష్ట పరచడం కోసం ఇటీవలి కొన్నేళ్ళ లో జరిగిన కృషి ఈ సంవత్సరం బడ్జెటు లో స్పష్టం గా కనిపిస్తోంది అని ఆయన అన్నారు. దేశం బానిసత్వం లో మగ్గిన కాలం లోనూ, ఇంకా స్వాతంత్యం తరువాతి కాలం లోనూ భారతదేశ రక్షణ తయారీ చాలా బలం గా ఉన్న సంగతి ని ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. భారతదేశం లో తయారు చేసిన ఆయుధాలు రెండో ప్రపంచ యుద్ధ కాలం లో ఒక ప్రధానమైన పాత్ర ను పోషించాయి అని ఆయన అన్నారు. "తదనంతర కాలం లో మనదైన సత్తా కొంత మేరకు క్షీణించింది. అయినప్పటి కీ కూడాను అప్పుడు గాని లేదా ఇప్పుడు గాని దాని సామర్థ్యం లో లోటేమీ రాలేదు" అని ఆయన అన్నారు.

ప్రత్యర్థులపై ఒక ఆశ్చర్యకరమైనటువంటి పైచేయి ని సాధించాలి అంటే గనుక రక్షణ వ్యవస్థల లో అద్వితీయత తో పాటు కస్టమైజేషన్ కు కూడా ఎంతో ప్రాముఖ్యం ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "సామగ్రి ని మీ సొంత దేశం లో తయారు చేసుకొన్నప్పుడు మాత్రమే అద్వితీయత, ఇంకా ఆశ్చర్యకరమైన అంశాలు చోటు చేసుకోగలుగుతాయి" అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం బడ్జెటు లో దేశం లోపలే పరిశోధన పరం గా, డిజైన్ పరం గా, వికాసం పరం గా ఒక చైతన్యవంతమైనటువంటి ఇకోసిస్టమ్ ను కల్పించడానికి ఉద్దేశించిన ఒక బ్లూప్రింట్ ను పొందుపరచడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు. రక్షణ బడ్జెటు లో ఇంచుమించు 70 శాతం భాగాన్ని స్వదేశీ పరిశ్రమ కోసం అట్టిపెట్టడం జరిగింది అని కూడా ఆయన వివరించారు.

రక్షణ మంత్రిత్వ శాఖ ఇప్పటి వరకు 200కు పైగా డిఫెన్స్ ప్లాట్ ఫార్మ్ స్ ఎండ్ ఎక్విప్ మెంట్స్ తాలూకు ఒక సకారాత్మక స్వదేశీకరణ జాబితాల ను విడుదల చేసింది. ఈ ప్రకటన వెలువడిన తరువాత, 54 వేల కోట్ల రూపాయల విలువైన ఒప్పందం దేశవాళీ కొనుగోళ్ల నిమిత్తం కుదుర్చుకోవడం జరిగింది అని ప్రధాన మంత్రి తెలిపారు. దీనికి అదనం గా 4.5 లక్షల కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగి ఉండే సామగ్రి కొనుగోలు ప్రక్రియ వివిధ దశల లో ఉంది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. మూడో జాబితా త్వరలోనే వచ్చేందుకు అవకాశం ఉంది అని ఆయన అన్నారు.

ఆయుధాల కొనుగోలు తాలూకు ప్రక్రియ ఎంతటి దీర్ఘకాల ప్రక్రియ గా ఉంటూ వచ్చింది అంటే వాటిని చేర్చుకొంటూ ఉండే క్రమం లోనే అవి పాతబడిపోతాయి అంటూ ప్రధాన మంత్రి విచారాన్ని వ్యక్తం చేశారు. "దీనికి కూడా పరిష్కార మార్గం 'ఆత్మనిర్భర్ భారత్' లో మరియు 'మేక్ ఇన్ ఇండియా' లోనే ఉంది అని ఆయన స్పష్టం చేశారు. నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఆత్మనిర్భరత యొక్క ప్రాధాన్యాన్ని దృష్టి లో పెట్టుకొంటున్నందుకు సాయుధ దళాల ను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఆయుధాలు, ఇంకా సామగ్రి వ్యవహారాల లో జవానుల గౌరవం, వారి భావాల పట్ల శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. ఈ రంగాల లో మనం స్వయం సమృద్ధి ని అలవరచుకొంటేనే ఇది సాధ్యపడుతుంది అని ఆయన అన్నారు.

సైబర్ సెక్యూరిటీ అనేది డిజిటల్ ప్రపంచాని కి ఇక ఎంత మాత్రం పరిమితం కాదు. అది జాతీయ భద్రత కు సంబంధించిన ఒక అంశం అయిపోయింది అని ప్రధాన మంత్రి అన్నారు. "మనం మనకు ఉన్నటువంటి బలవత్తరమైన ఐటి శక్తి ని రక్షణ రంగం లో ఎంత అధికం గా మోహరిస్తామో మన భద్రత కు సంబంధించినంత వరకు అంత అధిర విశ్వాసం తోనూ ఉండగలుగుతాం" అని ఆయన అన్నారు.

కాంట్రాక్టు ల కోసం రక్షణ తయారీదారు సంస్థ ల మధ్య స్పర్థ నెలకొనడం గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఇది అనేక సందర్భాల లో అవినీతి కి, డబ్బు మీది యావ కు దారితీసింది అన్నారు. ఆయుధాల వాంఛనీయత కు, ఆయుధాల నాణ్యత కు సంబంధించి బోలెడంత అయోమయాని కి తావు ఇవ్వడం జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ఈ సమస్య ను పరిష్కరించ గలుగుతుంది అని ఆయన అన్నారు.

ఆయుధ కర్మాగారాలు దృఢ సంకల్పం తో ప్రగతి ని సాగిస్తున్నందుకు ఒక ఉజ్జ్వలమైనటువంటి ఉదాహరణ గా నిలచాయి అంటూ ప్రధాన మంత్రి కొనియాడారు. గడచిన కొన్నేళ్ళ లో ఆరంభించిన 7 కొత్త రక్షణ సంస్థ లు వాటి వ్యాపారాన్ని శరవేగం గా విస్తరించుకొంటూ, కొత్త కొత్త బజారుల కు చేరుకొంటూ ఉండటం పట్ల ప్రధాన మంత్రి ప్రసన్నత ను వ్యక్తం చేశారు. "మనం గడచిన అయిదారు సంవత్సరాల లో రక్షణ సంబంధి ఎగుమతుల ను 6 రెట్ల మేర పెంచుకొన్నాం. ప్రస్తుతం 75 కు పైగా దేశాల కు మేడ్ ఇన్ ఇండియా డిఫెన్స్ ఉపకరణాల ను, సేవల ను సమకూర్చడం జరుగుతోంది" అని ప్రధాన మంత్రి తెలిపారు.

'మేక్ ఇన్ ఇండియా' కు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం ఫలితం గా గత 7 సంవత్సరాల లో రక్షణ సంబంధి తయారీ కోసం 350 కి పైగా కొత్త పారిశ్రామిక లైసెన్సులు జారీ చేయడమైంది అని ప్రధాన మంత్రి తెలిపారు. 2001వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం మధ్య 14 ఏళ్ళ లో 200 లైసెన్సు లు మాత్రమే జారీ అయ్యాయి అని ఆయన పేర్కొన్నారు. డిఆర్ డిఒ మరియు పిఎస్ యుల తో సమానం గా ప్రైవేటు రంగం సైతం పనిచేయాలి అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ విషయాన్ని దృష్టి లో పెట్టుకొని రక్షణ సంబంధి పరిశోధన, అభివృద్ధి బడ్జెటు లో 25 శాతాన్ని పరిశ్రమ, స్టార్ట్-అప్స్, ఇంకా విద్య జగతి కోసం అట్టేపెట్టడమైంది. బడ్జెటు లో స్పెశల్ పర్పస్ వెహికల్ నమూనా ను కూడా పొందుపరచాము. "ఇది ప్రైవేటు పరిశ్రమ యొక్క పాత్ర ను విక్రేతగానో లేక సరఫరాదారు గానో పరిమితం చేసే కన్నా ఒక భాగస్వామి స్థాయి కి చేర్చుతుంది" అని ఆయన అన్నారు.

ఒక చైతన్యవంతమైన రక్షణ పరిశ్రమ యొక్క వృద్ధి కి ట్రయల్, టెస్టింగ్, సర్టిఫికేషన్ లకు సంబంధించిన పారదర్శకమైనటివంటి, కాలబద్ధమైనటువంటి, ఆచరణీయమైనటువంటి మరియు నిష్పాక్షికమైనటువంటి వ్యవస్థ లు ఎంతో అవసరం అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ విషయం లో సమస్యల ను పరిష్కరించడం లో ఒక స్వతంత్ర వ్యవస్థ ఉండటం అనేది ఉపయోగకరం గా నిరూపణ కాగలదని కూడా ఆయన అన్నారు.

బడ్జెటు లో పేర్కొన్న అంశాల ను కాలబద్ధ రీతి లో అమలు పరచేందుకు కొత్త ఉపాయాల తో ముందుకు రావలసింది గా సంబంధిత వర్గాల కు ప్రధాన మంత్రి ఉద్బోధించారు. ఇటీవలి కొన్ని సంవత్సరాల లో బడ్జెటు తేదీ ని ఒక నెల ముందుకు జరిపిన చర్య తాలూకు పూర్తి అవకాశాన్ని స్టేక్ హోల్డర్స్ వినియోగించుకోవాలి, మరి బడ్జెటు అమలు తేదీ దగ్గరపడే సరికి రంగం లోకి దిగాలి అని ఆయన అన్నారు.

రూ.74 కోట్లతో 'పీర్జాదిగూడ' బడ్జెట్ -ఆమోదించిన పాలక మండలి

హైదరాబాద్, ఫిబ్రవరి 27:పీర్జాదిగూడ నగర పాలక సంస్థ 2022-2023 బడ్జెట్ సమావేశం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది జరిగిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని సూచించారు. రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా దూసుకెళ్తున్న పీర్జాదిగూడ నగర పాలక సంస్థను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ ఆర్ అభినందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 2022-2023వ సంవత్సరానికి గాను రూ.74 కోట్ల బడ్జెట్‌ను సభ ఏకగ్రీవంగా ఆమోదిందించింది. పీర్జాదిగూడ అభివృద్ధిని రాష్ట్రంలోని ఇతర కార్పొర

తాడిగడపలో వైభవంగా పుష్పయాగం

విజయవాడ, ఫిబ్రవరి 27:: వివిధ రకాల పూలు, 108 బట్టలతో శ్రీవెంకటేశ్వర స్వామివారికి పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహించారు. తిరుమలలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి జరిగే పుష్పయాగం తరహాలోనే పెనమలూరు మండలం తాడిగడప గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర గార్డెన్స్ లో ఉన్న శ్రీనివాస క్షేత్రంలోని వేంకటేశ్వరస్వామివారికి అత్యంత వైభవంగా పుష్పయాగాన్ని నిర్వహించారు. ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ కార్యక్రమం, 6 గంటలకు ప్రాతఃకాల పూజలు నిర్వహించిన వేదపండితులు అనంతరం ఉదయం 7 గంటలకు విశ్వక్సేన పూజలను నిర్వహించారు. గ్రామ పొలిమేరల నుండి ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారి పుష్పయాగం లో వినియోగించే 18 రకాల పూలను, 108 బుట్టలో ఉంచి గ్రామోత్సవం వేదపండితులు మంగళవాయిద్యాల మధ్య నిర్వహించారు.

అంతకుముందు గ్రామ వీధులను పసుపు నీటితో శుభ్రం చేసి ఆలయం వరకు ఊరేగింపుగా పూలను తీసుకువచ్చారు. ఊరేగింపులో గ్రామంతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తుల తో పాటు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఆలయంలో స్వామివారికి సుదర్శన యాగం తో పాటు, మహా మంత్రపుష్పం యాగాన్ని కన్నులపండువగా నిర్వహించారు. శ్రీనివాస క్షేత్ర ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రుత్విక్కులు స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించడంతో పాటు కోలాటం వంటి కళలను ప్రదర్శించారు. స్వామి వారి పూజలను చూసిదుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులతో పాటు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్ బోడె ప్రసాద్ స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

మహా అన్నసంతర్పణ

శ్రీనివాస క్షేత్రములో వెంకటేశ్వర స్వామి వారికి పుష్పయాగం నిర్వహించిన అనంతరం మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు దేవేంద్రనాథ్, కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, పి ఎస్ ఆర్ లు విస్తృత ఏర్పాట్లు చేశారు ఆదివారం తాడిగడప లో నిర్వహించిన ఈ విశేష కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

పోలియో రహిత జిల్లాగా మార్చాలి : కలెక్టర్ రాహుల్ రాజ్

కుప్రుం భీం ఆసిఫాబాద్, ఫిబ్రవరి 27:: పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 15 మండలాల పరిధిలో 0-5 సం.ల వయస్సు గల పిల్లలు పోలియో చుక్కలు వేయాలన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లాలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యవేక్షక అధికారులు, సూపర్ వైజర్లు, మొబైల్ టీమ్స్ నియమించి రూట్లు కేటాయించామని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న ల్యాబ్ నిర్మాణ పనులు పరిశీలించారు. బర్త్ వెయిటింగ్ భవనం, సి. టి. స్కాన్, వైరలాజీ, ఆర్. టి. పి. సి. ఆర్. ఏర్పాటు చేస్తున్న గదులను పరిశీలించారు.

పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే వ్యాధి నిర్ధారణ త్వరగా చేసి వైద్య సేవలు మరింత మెరుగు పరిచే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్, వైద్య అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హిజాబ్ ధరించడంపై ఎట్లాంటి నిషేధం లేదు: కేంద్ర మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:దేశంలో హిజాబ్ ధరించడంపై ఎట్లాంటి నిషేధం లేదని, రాజ్యాంగ హక్కులు, విధుల గురించి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ. కర్నాటకలో వివాదాస్పద హిజాబ్ అంశంపై ఆదివారం మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను లేవనెత్తారు. అయితే ఈ విషయం కోర్టులో ఉంది.. దేశంలో హిజాబ్ ధరించడంపై ఎట్లాంటి నిషేధం లేదన్న విషయం స్పష్టంగా ఉంది.. వాస్తవానికి కొన్ని సంస్థలకు వారి సొంత క్రమశిక్షణ ఉంది. డ్రెస్ కోడ్, యూనిఫాం, రాజ్యాంగం యొక్క హక్కుల గురించి మాట్లాడేటప్పుడు, రాజ్యాంగ విధుల గురించి కూడా మాట్లాడాలి అన్నారు కేంద్ర మంత్రి అబ్బాస్.

మీడియాతో మాట్లాడ్డానికి ముందు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, తెలంగాణ హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి 37వ "హునార్ హాత్" ను ప్రారంభించారు నఖ్వీ.. హస్త కళలు, హస్తకళాకారుల సాధికారత కోసం ప్రయత్నిస్తున్నామని, "హునార్ హాత్" వల్ల ఏడేళ్లలో సుమారు 8 లక్షల మంది చేతివృత్తిదారుల, హస్తకళాకారులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను లభించాయని నఖ్వీ పేర్కొన్నారు.

హునార్ హాత్ అనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యొక్క "సెల్ఫ్ రిలయంట్ ఇండియా"తో పాటు స్థానికుల గళాల ప్రచారానికి "విశ్వసనీయ బ్రాండ్"గా మారింది. ఈ చొరవ దేశంలోని సుదూర ప్రాంతాల నుండి, సాంప్రదాయ కళ, హస్తకళలో నిమగ్నమై ఉన్న లక్షలాది కుటుంబాలకు శక్తిని, ఉత్సాహాన్ని నింపింది, వారి పూర్వీకుల వారసత్వానికి మార్కెట్‌ను అందించింది నఖ్వీ చెప్పారు. హునార్ హాత్ ప్రధాని నరేంద్ర మోదీ 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారాన్ని బలోపేతం చేస్తోందని, దేశ సాంప్రదాయ కళ, నైపుణ్యం, అద్భుతమైన వారసత్వాన్ని రక్షించడానికి, ప్రోత్సహించడానికి హునార్ హాత్ సమర్థవంతమైన వేదిక అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

కాగా, గత ఏడాది డిసెంబర్‌లో కర్నాటకలోని ఉడిపి ప్రీ- యూనివర్శిటీ గర్ల్స్ కాలేజీలో హిజాబ్ ధరించిన ఆరుగురు విద్యార్థినులను కాలేజీలోకి రానివ్వలేదు. అప్పుడు మొదలైన ఈ గొడవ కర్నాటకతో పాటు పలు రాష్ట్రాలకు పాకింది. దీంతో ప్రజా శాంతికి భంగం కలిగించే ఎలాంటి వస్త్రాన్ని ధరించరాదని ఫిబ్రవరి 5వ తేదీన ప్రభుత్వం ఉత్వర్వులిచ్చింది. వాటిని రద్దు చేయాలని కర్నటక హైకోర్టును కొంతమంది స్టూడెంట్స్ ఆశ్రయించారు. కోర్టు గత వారం విచారణను పూర్తి చేయగా త్వరలో తుది తీర్పును వెలువరించే అవకాశం ఉంది.

వ్యర్థాల నుంచి సంపదను సృష్టించడంపై ప్రధానమంత్రి దార్శనికతని నొక్కిచెప్పిన శ్రీ రామ్ చంద్ర ప్రసాద్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ 2022 ఫిబ్రవరి 25, 26వ తేదీలలో రాష్ట్రాల ఖనిజసంబంధ సమస్యలు చర్చించడానికి అవకాశం కల్పించే లక్ష్యంతో ఒడిశాలోని కోణార్క్ లో ఉక్కు మంత్రిత్వ శాఖ "రాష్ట్రాల గనులు, పరిశ్రమల మంత్రుల సదస్సు"ని నిర్వహించింది. మైనింగ్ లీజులకు సంబంధించిన విషయాలపై కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ రామ్ చంద్ర ప్రసాద్ సింగ్, ఉక్కు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, ఒడిశా ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మల్లిక్, పారిశ్రామిక పెట్టుబడి ప్రమోషన్, మధ్యప్రదేశ్ శ్రీ రాజవర్ధన్ సింగ్ సమక్షంలో సదస్సును ప్రారంభించారు.

వ్యర్థాల నుంచి సంపదను సృష్టించాలనే గౌరవప్రదమైన ప్రధానమంత్రి దార్శనికతను శ్రీ రామ్ చంద్ర ప్రసాద్ సింగ్ ఈ సమావేశానికి గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉక్కు తయారీలో ఉపయోగించేందుకు వివిధ కంపెనీలు పరిశోధనలు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సమర్థవంతమైన పునరావాసం, పునరావాసం ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తూ, సామాజిక మూలధనాన్ని సానుకూలంగా ప్రభావితం చేయగల స్థానిక జనాభాకు తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న కంపెనీలు మాత్రమే దీర్ఘకాలంలో లాభపడగలవని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ రంగంలో భాగస్వాములందరికీ సమాన అవకాశాలు అందుబాటులో ఉంటేనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఈ దార్శనికతకు దిశానిర్దేశం చేసేందుకు రెండవ స్థాయి భాగస్వాములను ప్రోత్సహించే విధానం అవసరం.

ఉక్కు రంగానికి, మైనింగ్‌కు సంబంధించిన సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన సమస్యలపై చర్చలు జరిగాయి, ఇది ఫలవంతమైన చర్చలకు దారితీసింది, వీటిని పాల్గొన్న ప్రతినిధులు స్వాగతించారు.

మైనింగ్, ఉక్కు తయారీకి సంబంధించిన అంశాలను హైలైట్ చేస్తూ, ఉక్కు మంత్రిత్వ శాఖ అధికారులు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విధాన మద్దతును వివరించారు. వ్యాపారాన్ని సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవసరమైన సహాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా సిపిఎస్ఇల అధిపతులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వాల సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మరింత సహకారం కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, దాదాపు 5 గంటలపాటు జరిగిన సమావేశంలో ప్రతినిధుల మధ్య చర్చలను స్వాగతించారు, ఇందులో అన్ని వైపుల నుండి సంబంధిత స్పందనలు అందాయి. చర్చల నుండి ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి శ్రద్ధ అవసరమని నొక్కి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సానుకూల ఒప్పందాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇలాంటి మరిన్ని "సమ్మేళన్"లను నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

మధ్యప్రదేశ్‌లోని పారిశ్రామిక, పెట్టుబడి ప్రోత్సాహక మంత్రి శ్రీ రాజవర్ధన్ సింగ్, పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూ, ఇతర ముడిసరుకు లభ్యత పరంగా ఓఖ ప్రయోజనాలను ప్రదర్శించారు. పెట్టుబడుల కోసం ప్రభుత్వం సరైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని ఉద్బోధించారు.

సదస్సుకు వేదికగా కోణార్క్ ను ఎంపిక చేసినందుకు కేంద్ర ఉక్కు మంత్రికి ఒడిశా ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మల్లిక్ కృతజ్ఞతలు తెలిపారు. ఒడిశాలో ప్రగతిశీల, స్థిరమైన ప్రభుత్వం ఉందని, రాష్ట్రంలో ఖనిజ వెలికితీతకు అనుకూలమైన వాతావరణానికి మద్దతు ఇవ్వడానికి అందుబాటులో ఉన్న ప్రతీ అవకాశాన్ని వినియోగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

కాన్ఫరెన్స్ ప్రారంభ రోజున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని అఖూఇల చైర్మన్‌లు కూడా పాల్గొన్నారు.

సమగ్ర, సమాన, నాణ్యమైన విద్య ప్రతి విద్యార్థి హక్కు: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:సమజంలోని ప్రతి విద్యార్థికీ సమగ్రమైన, సమానమైన, నాణ్యమైన విద్యను పొందే హక్కు ఉందని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్ప వరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం సమాజంలోని వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు విద్యాసంస్థలు క్రియాశీలకమైన పాత్రను పోషించాలని ఆయన సూచించారు. అలాంటి విద్యార్థులకు సరైన మద్దతునందించడం ప్రాధాన్యతాంశంగా పరిగణించాలన్నారు.

బెంగళూరు శివార్లలోని గ్రీన్ వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూలు ఆవరణలో అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను శనివారం ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. చిన్నారుల్లో బాల్యంనుంచే సేవాభావాన్ని పెంపొందించాలని ఇందుకోసం పాఠ్యప్రణాళికలో సమాజ సేవను భాగం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో తాము సంపాదించిన దాన్ని తిరిగి సమాజంతో పంచుకోవాలన్న భావన వారిలో పెరుగుతుందన్నారు.

విద్యతోపాటు క్రీడలు, కళలు, ఇతర మనోరంజకమైన కార్యక్రమాలకు కూడా సరైన ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉపరాష్ట్రపతి, ఇలా చేయడం ద్వారానే విద్యార్థిలో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీంతోపాటుగా విద్యార్థుల్లో చదువులు, వారి భవిష్యత్తుపై విశ్వాసం పెరుగుతుందన్నారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, జల సంరక్షణ తదితర అంశాల్లోనూ విద్యార్థులను భాగస్వాములు చేయాలని ఉపరాష్ట్రపతి విద్యాసంస్థలకు సూచించారు. తద్వారా పిల్లలకు ప్రకృతితో అనుబంధం ఏర్పడుతుందని ఇది వారికి సరికొత్త శక్తినందిస్తుందన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం - 2020 కూడా చదువుతోపాటు క్రీడలు, కళలు తదితర అంశాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచిస్తోందన్న విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలుచేస్తూ క్రీడలు, కళలు, నైతిక విలువలు, ప్రకృతితో మమేకమవడం వంటివాటిని ప్రోత్సహించాలని సూచించారు.

ఇటీవల కాలంలో సమాజంలో విలువల పతనంపై ఆవేదన వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి విద్యార్థులు నాగరిక విలువలను పెంపొందించుకోవాలని, భారతదేశ వైభవోపేతమైన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సూచించారు. జాతీయవాదాన్ని గుండెలో నింపుకుని దేశాభివృద్ధి కోసం పనిచేయాలన్నారు.

ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన భారతదేశం తిరిగి ఆ ఉన్నతస్థానాన్ని చేరుకునేందుకు మనమంతా కృషిచేయాలని ఇందుకోసం మనం తిరిగి మన మూలాలను అన్వేషించి వాటికి అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఉపరాష్ట్రపతి అన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ భాషలను పరిరక్షించాలని ఇందుకోసం ముందుగా ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను దైనందిన జీవితంలో వినియోగించాలని, కనీసం ప్రాథమిక విద్యవరకైనా విద్యాభ్యాసం కూడా తల్లిభాషలోనే జరగాలని సూచించారు.

శారీరక వ్యాయాయం ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరమని, ఇందుకోసం కేంద్రం ఉద్దేశించిన ఫిట్ ఇండియా ఉద్యమంలో ప్రతి పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయం భాగస్వామ్యం కావాలన్నారు. నృత్యకళారూపాలైన భరతనాట్యం, కూచిపూడి, కథకళి వంటి వాటిని కూడా చిన్నారులకు నేర్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ శ్రీ థావర్ చంద్ గెహ్లోత్, రాష్ట్ర మంత్రి శ్రీ మునిరత్న, గ్రీన్ వుడ్ పాఠశాల చైర్మన్ శ్రీ విజయ్ అగర్వాల్, ప్రధానోపాధ్యాయుడు శ్రీ అలోయ్ సియస్ డి మెల్లో, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమర యోధులలో వెలుగు లోకి రాని వారి త్యాగాల గురించి తెలుసుకోవాలని యువత కు గవర్నర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:హైదరాబాద్ లోని రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన హైదరాబాద్ లోని రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్ వో బీ) ఏర్పాటు చేసిన తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై ఫోటో ఎగ్జిబిషన్ ను తెలంగాణ గౌరవ గవర్నర్, తమిళి సై సౌందరరాజన్ ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ఇటువంటి ప్రయత్నాలు మనకు స్వేచ్ఛను సాధించే దిశగా మన ముందు తరాల నాయకులు చేసిన త్యాగాలను గుర్తుంచుకునే అవకాశాన్ని కల్పిస్తాయనీ, ఇంకా దేశ సేవకు తిరిగి అంకితం కావడానికి మనల్ని ప్రేరేపిస్తాయనీ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం చరిత్రను అర్థం చేసుకోవడానికి యువకులు ఇటువంటి ప్రదర్శనలను సందర్శించాలని ఆమె అన్నారు.'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకలు, 75 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని జరుపుకోవడానికి భారత ప్రభుత్వం తీసుకున్న చొరవ. వివిధ మంత్రిత్వ శాఖలు దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాల ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల పై సుమారు 45 ప్యానెల్స్ ఉన్న ప్రస్తుత ఫోటో ఎగ్జిబిషన్ ను హైదరాబాద్ లోని రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో సహకారంతో దీనిని. ఏర్పాటు చేసింది. ఈ వారం రోజుల ప్రదర్శనలో స్వాతంత్ర్య పోరాటం పై పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, సైకిల్ ర్యాలీ మొదలైనవి నిర్వహించారు.

ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి (ఆర్ పి ఒ) శ్రీ దాసరి బాలయ్య, డైరెక్టర్ రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో (ఆర్ వో బీ) శ్రీ శృతి పాటిల్, రెండు కార్యాలయాల సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర్యం పై హైదరాబాద్ ఆర్.ఒ.బి. అంతకు ముందు, తన మొదటి ఫోటో ఎగ్జిబిషన్ ను 2021 మార్చి 12న వరంగల్ లో నిర్వహించింది, దీనిని కూడా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ ప్రారంభించారు. తరువాత ఈ ఫోటో ఎగ్జిబిషన్లను హైదరాబాద్, నిజామాబాదు, నల్గొండ, సూర్యపేట, కామారెడ్డి, అర్మూర్, దేవర కొండ లోనూ, ఇంకా యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించిన ములుగు జిల్లాలోని రామప్ప ఆలయంలోను కూడా నిర్వహించారు,

మాదకద్రవ్యాల దందాపై నిఘా

హైదరాబాద్, ఫిబ్రవరి 27:డార్క్‌నెట్.. ఇప్పుడు ఇది ప్రతి దేశంలో పోలీసు వ్యవస్థకు సవాల్‌గా మారింది. సైబర్ నేరగాళ్ల నుంచి అంతర్జాతీయ క్రిమినల్స్, హ్యాకర్స్ ఇలా అనేక మంది ఇందులో తిష్ట వేసి.. ప్రత్యేక నేర ప్రపంచాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో ఉన్న వారిని పట్టుకోవడం అసాధ్యం. రిజిస్టర్ అయ్యే ఐపీ అడ్రస్సులు ఎక్కడెక్కడో చూపిస్తుంటాయి. ఇంతటి కష్టతరమైన 'డార్క్‌నెట్'లోకి సిటీ పోలీసులు ప్రవేశించారు. దీని ద్వారా వస్తున్న మాదకద్రవ్యాలపై నజర్ పెట్టారు. అలా చేసిన ప్రయత్నంలో హెచ్‌సీయూకు చెందిన విద్యార్థి గుట్టు బయటపడింది. పలువురు డ్రగ్స్ బాబులు దొరికిపోయారు.

వివిధ నేరాలకు, మోసాలకు అడ్డాగా మారిన డార్క్‌నెట్‌లోకి హైదరాబాద్ పోలీసులు ప్రవేశించారు. మొట్టమొదటి సారిగా డార్క్‌నెట్ వేదికగా సాగుతున్న డ్రగ్స్ దందాపై హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, ఎస్ఆర్‌నగర్ పోలీసులు, నార్కోటిక్స్ ఇన్వెస్టిగేషన్ సూపర్‌విజన్ వింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. హైదరాబాద్ యూనివర్సిటీ విద్యార్థితో పాటు ఆరుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, డిగ్రీ విద్యార్థులను అరెస్టు చేశారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. బషీర్‌బాగ్ పోలీసు కమిషనర్ కార్యాలయం లో సీపీ సీవీ ఆనంద్ వెల్లడించిన వివరాల ప్రకారం?

గాజులరామరం ప్రాంతానికి చెందిన సాయి విగ్నేశ్ హైదరాబాద్ యూనివర్సిటీలో చదువుతున్నాడు. అతడికి తన స్నేహితుల ద్వారా డ్రగ్స్ అలవాటైంది. డార్క్ నెట్ ద్వారా రూ. 600కు తెప్పించుకుని వాటిని తన అవసరాలకు వాడుకోవడంతో పాటు మరికొన్నింటిని అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. ఇలా విగ్నేశ్ 20 ఎల్ఎస్డీ బ్లాట్స్‌ను ఆర్డర్ చేసి.. డెలివరీ తీసుకున్నాడు. వీటిని తన స్నేహితులైన అనుదీప్, నిఖిల్, ప్రీతం, వంశీ, రాహుల్ తేజ, సుష్మా, ఎలిజబెత్ లతో కలిసి సేవించాడు. మరికొన్నింటికి ఇతరులకు అమ్మేశాడు. తాజాగా వీరంతా ఎల్ఎస్డీ బ్లాట్స్‌తో మత్తు సేవించి ఎంజాయ్ చేసేందుకు మైత్రివనం దగ్గర ప్లాన్ వేసుకున్నారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సోదాలు జరిపి విగ్నేశ్‌తో పాటు సాయి చైత్ర(డిగ్రీ విద్యార్థి), నాగార్జున (కామర్స్ విద్యార్థి), హేమంత్(నోవార్టిస్‌లో ఉద్యోగి), సాయి బాలాజీ(డీఎక్స్ టెక్నాలజీస్ ఉద్యోగి), అనుదీప్(సాఫ్ట్‌వేర్ డెవలపర్, ఐ-ప్రోగ్రామర్), తేజస్వి కుమార్(టెక్ మహీంద్ర-టెక్నికల్ సపోర్టు)లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 19 ఎల్ఎస్డీ బ్లాట్స్, ల్యాప్‌టాప్, 5 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎల్ఎస్డీ బ్లాట్స్‌ను నాలుక పై పెట్టుకుని దాదాపు 7 ఏడు గంటల పాటు మత్తును ఆస్వాదిస్తున్నారని పోలీసుల విచారణలో వెలుగు చూసింది.

ధూల్‌పేట్‌కు చెందిన మహేందర్‌సింగ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులకు గంజాయిని సరఫరా చేస్తున్నాడు. దీని కోసం ప్రత్యేకంగా ఓ గ్రూపును ఏర్పాటు చేసుకుని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. పోలీసులు మహేందర్‌సింగ్‌ను అరెస్టు చేశారు. అతడి నుంచి గంజాయిని కొనుగోలు చేస్తున్న లఖాని జితేన్(కలెక్షన్ ఏజెంట్), రమ్య సిద్ధార్థ(డెలాయిట్ సంస్థ ఉద్యోగి), అనిశ్‌కుమార్(అమెజాన్, డేటా ఇంజినీర్), చిట్టుకుల సమరసింహారెడ్డి(సేఫ్ ఎక్స్‌ప్రెస్ సంస్థ ఉద్యోగి)లను కూడా పట్టుకున్నారు.

మొదటిసారి డార్క్‌నెట్‌లోకి అడుగుపెట్టి డ్రగ్స్‌ను తెప్పించుకుంటున్న నెట్‌వర్క్‌ను గుర్తించాం. అందులో నడిచే క్రైమ్ దునియాను ధ్వంసం చేస్తాం. కాలేజీలు, యూనివర్సిటీల యాజమాన్యాలు సైతం విద్యార్థుల ప్రవర్తనపై నజర్ పెట్టాలి. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల వాడకం వల్ల ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో వారికి అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇలాంటి వ్యవహారాల్లో పట్టుబడితే.. వారి భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని వారికి తెలియజేయాలి. ఎల్ఎస్డీ, కొకైన్, హెరాయిన్, ఎండీఎంఏ వంటి డ్రగ్స్‌ను అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిలో అధికంగా నైజీరియాకు చెందిన వారే. వీరు దేశంలోని వివిధ పట్టణాల్లో స్థిరపడ్డారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నివాసముంటున్న వారి చిట్టాను కేంద్ర దర్యాప్తు సంస్థలకు అందిస్తాం.

సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ శ్రీనివాసుడు

తిరుపతి, ఫిబ్రవరి 27:: శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం స్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవానికి బదులుగా సర్వభూపాల వాహనంపై ఉదయం 7.35 నుంచి 8.30 గంటల వరకు స్వామివారు ఉభయదేవేరులతో కలిసి విహరించారు. కొవిడ్ నిబంధనల కారణంగా స్వామి వారి వాహన సేవలను ఆలయంలో ఏకాంతంగా నిర్వహిస్తున్నారు.

సర్వభూపాల అంటే రాజులకు రాజు అని అర్థం. ఈ ప్రపంచాన్ని మొత్తం పాలించే రాజు తానేనని భక్త లోకానికి చాటి చెప్తూ స్వామివారు ఈ వాహనాన్ని అధిష్టించారు. ఇలాఉండగా, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం వాహన సేవలో జేఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ శ్రీమతి శాంతి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, రమణయ్య, ఆలయ అర్చకులు బాలాజీ రంగచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రహీరోలు ఏపీ సీఎం జగన్‌కు లొంగిపోయారు: సీపీఐ నారాయణ

అమరావతి, ఫిబ్రవరి 27:సినిమా టిక్కెట్ల రేట్ల విషయంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ నటులు పోషించిన పాత్రను చూస్తే వారు ఏపీ సీఎం జగన్‌కు లొంగిపోయినట్లుగా కనిపిస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. సినిమాను బతికించుకోవడం ఇలా కాదనుకుంటా అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో బిగ్‌బాస్